Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం, ఆగస్టు 07, 2025 | సంపుటి - 20 | సంచిక 308 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు.



2

## పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలి

మోడీని గద్దె దించితేనే బిసి బిల్లు సాధ్యం

మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి 2

## బీసీలపై కాంగ్రెస్‌ది దొంగ ప్రేమ

### 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం : బండిసంజయ్




**50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.**

హైదరాబాద్ : బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా అని సవాల్ విసిరారు. మిగతా 2లో

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

ఈసీకి సుప్రీం ఆదేశం



2లో

న్యూఢిల్లీ : బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది.

## బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

### మహాధర్నాలో డిప్యూటీ సిఎం భట్టి డిమాండ్

న్యూఢిల్లీ : బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు.

మిగతా 2లో

## 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా.. గద్దె దింపాలా?

### బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్

ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం

బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి

**బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు.**



న్యూఢిల్లీ : బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం.ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. మిగతా 2లో



## తెలంగాణ సాధనే ఊపిరిగా బతికిన జయశంకర్‌సార్

### ఆయన సేవలను ఎప్పటికీ వెలకట్టలే : హరీశ్‌రావు

హైదరాబాద్ : జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషి ఎప్పటికీ వెలకట్టలేమని పేర్కొన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ, సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు.

మిగతా 2లో

## భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

### అదనంగా మరో 25శాతం సుంకాల విధింపు

ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడి సంతకం



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే.


మిగతా 2లో

## కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

### 42శాతం రిజర్వేషన్లలో వారికి అండగా నిలబడ్డాం

బిసి కోటా బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం

ఢిల్లీ మహాధర్నాలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



న్యూఢిల్లీ : తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదించామని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. కులగణన చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ కోటా బిల్లులను ప్రధాని మోడీ నాలుగు నెలలుగా తొక్కిపెట్టారని విమర్శించారు. బీసీ కోటా బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని ప్రధాని మోడీ భయమని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో టీ-పీసీసీ చేపట్టిన బీసీ మహాధర్నా చూసైనా కేంద్రంలోని మోడీ సర్కార్‌కు కనువిప్పు కలగాలని..మోడీ తల్చుకుంటే సాయంత్రాని కే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో

## పార్టీ ఆదేశాల మేరకు పనిచేశా

**ఫామ్‌మౌజ్‌లో వందకోట్లకు అమ్ముడుపోలే**

**ప్రజలను మరచి విన్యాసాలు చేస్తున్న పార్టీలు**

**మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు**



నాగర్‌కర్నూలు : గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.. ఆ పార్టీపై సంచలన వ్యాఖలు చేశారు. పేదరిక నిర్మూలన.. ప్రజల పక్షమే తన పంతమని పేర్కొన్నారు. మిగతా 2లో

## నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

'స్త్రీశక్తి' పథకానికి 15న రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం

అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు

వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమి

సింగపూర్‌లో జగన్ అక్కడి మంత్రులను బెదిరించారన్న చంద్రబాబు

కేబినేట్ సమావేశ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



అమరావతి : రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'స్త్రీ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది.

## గాంధీ కుటుంబాన్ని పొగడడానికే బిసి ధర్నా

### సోనియా, రాహుల్ జపంలో తరించిన రేవంత్

జంతర్‌మంతర్ ధర్నాపై కిషన్ రెడ్డి ఎద్దేవా

న్యూఢిల్లీ : జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న మిగతా 2లో

# ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

## కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు



హైదరాబాద్,ఆగస్టు6 : బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

### తెలంగాణ సిఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు

హైదరాబాద్,ఆగస్టు6 : అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటు-ంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు-డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.


## బీసీ బిల్లుకు డీఎంకే ఎంపీ మద్దతు

ఢిల్లీ, ఆగస్టు6 : బీసీ రిజర్వేషన్లు 42శాతం కేంద్రప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ నేతలు బుధవారం జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు డీఎంకే ఎంపీ కనిమొళి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా కనిమొళి మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్‌చేశారు. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులో 69శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని ఉద్ఘాటించారు. డీఎంకే ఎంపీ కనిమొళి. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందని గుర్తుచేశారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం తమిళనాడు అని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్లు పెంపునకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు డీఎంకే పూర్తి మద్దతు ఇస్తోందని ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పార్లమెంటులో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందని ఎంపీ కనిమొళి పేర్కొన్నారు.

## ధరాలీలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

న్యూఢిల్లీ, ఆగస్టు6 : ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలీ గ్రామంలో సంభవించిన జలప్రళయంలో ఇండ్లకు ఇండ్లే కొట్టుకుపోయాయి. ఆ ఇండ్ల స్థానంలో భారీగా బురద పేరుకుపోయింది. ప్రళయంలో ఇప్పటికే నలుగురు మరణించారు. దాదాపు 60 మంది గల్లంతయ్యారు. దాంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ఇండియన్ ఆర్మీ గాలిస్తోంది. మంగళవారం క్లౌడ్‌బర్స్ట్ కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగింది. దాంతో నది పక్కనే ఉన్న ధరాలీ గ్రామాన్ని వరద ముంచెత్తింది. అకస్మాత్తుగా వచ్చిన వరదతో ఆ గ్రామంలో ఇళ్లకుఇళ్లే కొట్టుకుపోయాయి. పలు ఇళ్లను బురద కప్పేసింది. భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ విపత్తువల్ల ధరాలీ గ్రామానికి చెందిన దాదాపు 60 మంది గల్లంతయ్యారు. నలుగురు మృతిచెందారు. సమాచారం అందుకున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. బుధవారం కూడా రెస్క్యూ టీమ్స్ గాలింపులు కొనసాగిస్తున్నాయి.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..... ఇద్దరిపై కేసు నమోదు



తిమ్మాపూర్, ఆగస్టు 6,(ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట శివారులో బుధవారం ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.మండలంలోని కొత్తపల్లికి చెందిన నోముల తిరుపతి(40), రామకృష్ణ కాలనీకి చెందిన బూడిద విజయ్(26)అనే ఇద్దరు ఎలాంటి అనుమతి లేకుండా మానేరు వాగు నుండి ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా ఇసుకతో సహా ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలుపుతూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కేసులు తప్పవని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

## సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు6 : సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేదాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

## రిజర్వేషన్లపై అవగాహన లేని బిజెపి

### రిజర్వేషన్ల ధర్నాతో బిజెపి కళ్లు తెరవాలి

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

న్యూఢిల్లీ,ఆగస్టు6: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం జంతర్ మంతర్ చలో ఢిల్లీ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణఅన్నారు. ఈ ధర్నాతో బిజెపి కళ్లు తెరవాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం తమ పోరాటం ఆగబోదన్నారు. ఈ మహాధర్నాకు 50 మంది కాంగ్రెస్ ఎంపీలు మద్దతిచ్చారని చెప్పారు. బీజేపీకి రిజర్వేషన్లు అంశంలో క్లారిటీ లేదన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఇస్తూ.. తెలంగాణలో అడ్డుకుంటాం అంటున్నారని ఫైర్ అయ్యారు. రిజర్వేషన్ల కోసం తమపోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. తెలంగాణ బీజేపీ నేతలకు రిజర్వేషన్లపై క్లారిటీ లేదన్నారు. బీసీలకు రిజర్వేషన్ ఇస్తే అడ్డుకుంటామని బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు. బీజేపీ తెలంగాణ నేతలు పార్టీ సమావేశాలు పెట్టుకుని రిజర్వేషన్ అంశాల్లో క్లారిటీ- తీసుకోవాలని సూచించారు. ప్రజలకు బీసీలకు ఏ విధంగా న్యాయం చేయాలో బీజేపీ నాయకులు ఆలోచన చేయాలన్నారు. బీసీలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్ తో సీఎం రేవంత్ ÷డ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా జరుగుతోంది. ఇప్పటికే డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ హేశ్ కుమార్ గౌడ్ తో పాటు- మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

## తెలంగాణ రిజర్వేషన్ పోరాటానికి మా మద్దతు

### మహాధర్నాకు హాజరై సంఘీభావం ప్రకటించిన కనిమొళి

న్యూఢిల్లీ,ఆగస్టు6 : బీసీ రిజర్వేషన్లు పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఎంపీ కనిమొళి అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్టాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ మద్దత్తుగా ఉంటామన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి.. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళినాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నా యని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏ-కై-క రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు. పార్లమెంటు-లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్ తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు- మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

## ట్రంప్ అదనపు సంకాలపై మండిపడ్డ భారత్

### జాతీయ ప్రయోజాల విషయాలో రాజీపడేది లేదు

### విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఆగస్టు 6 : భారత్ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. దీన్ని దురదృష్టకరమైన చర్యగా పేర్కొంది.అదనపు సుంకాల విధింపును అన్యాయం, అసమంజసమైనవిగా భారత విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఈ వ్యవహారంపై మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. మార్కెట్ అంశాలపై ఆధారపడే మా దిగుమతులు ఉన్నాయి. 140 కోట్లమంది దేశ ప్రజల ఇంధన భద్రతను నిర్ధారించడం మా బాధ్యత. ఇతర అనేక దేశాలు తమ సొంత ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. భారత్‌పై అదనపు సుంకాలను విధించాలని అమెరికా నిర్ణయించడం దురదృష్టకరం. ఈ చర్యలు అన్యాయం, అసమంజసమైనవని పునరుద్ఘాటిస్తున్నాం. మా జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదిలావుంటే తాజా పరిణామంపై కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోదీ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మొత్తంగా 50 శాతం సుంకం విధించారని తెలిపింది. ట్రంప్ నిరంతరం మన దేశంపై చర్యలు తీసుకుంటు-న్నా.. ప్రధాని మోదీ మాత్రం కనీసం ఆయన పేరును కూడా ప్రస్తావించడం లేదంటూ విమర్శించింది. ఇప్పటి-కై-నా ప్రధాని మోదీ ధైర్యం చూపించాలని, ట్రంప్ చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని కోరుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

## భారత్ మీ ఒత్తిళ్లకు తలొగ్గదు

### మా సార్వభౌమాధికారన్ని ప్రశ్నించలేదు

### పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా

న్యూఢిల్లీ,ఆగస్టు 6 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో 25 శాతం మేర సుంకాలు విధించడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్‌పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా స్పందించారు. భారత్ ఎవరికీ తలవంచదని పేర్కొంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. మీరు మా ఎగుమతులపై సుంకాలు విధించవచ్చేమో గానీ.. మా సార్వభౌమాధికారంపై కాదు. మీ ఆదేశాల ఒత్తిడి కంటే ఇంధన భద్రతే ముఖ్యం. డిస్కౌంట్లనే మేం ఎంచుకుంటాం. మీరు సుంకాలు పెంచండి.. మేం మా సంకల్పాన్ని పెంచుకుంటాం. మెరుగైన ప్రత్యామ్నాయాలు కనుగొని స్వావలంబనను సాధిస్తాం. భారత్ ఎవరికీ తలవంచదని పేర్కొన్నారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాలు విధిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయం స్వీయ విధ్వంసకరమని ఆర్థికరంగ నిపుణులు అన్నారు. దాని వల్ల జరిగే పరిణామాలేంటో ట్రంప్‌నకు తెలియదన్నారు. 'బలమైన మిత్రదేశంతో ఆయన శత్రుత్వాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన దేశం. భారత్, అమెరికా సహజ మిత్రులు. అమెరికా ప్రజలు తమ సాంకేతిక పరిజ్ఞానం విషయంలో, వైద్యరంగానికి సంబంధించినంతవరకు భారత్‌పైనే ఆధారపడతారనే వాస్తవాన్ని ట్రంప్ మరిచిపోతున్నట్లు న్నారని భావిస్తున్నా. మిగతా ప్రపంచం నుంచి తనను తాను దూరం చేసుకుంటున్నారని విశ్లేషించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ బుధవారం ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించిన విషయం తెలిసిందే. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది.

## మార్పులు స్వీకరిస్తూనే ముందుకు సాగాలి

### గ్రీన్ ఎనర్జీ' కాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేశ్

విజయవాడ,ఆగస్టు 6 : సమాజంలో నిత్యం మార్పులు వస్తున్నాయని, వాటిని స్వీకరిస్తేనే మెరుగైన ఉపాధి అవకాశాలుంటాయని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'గ్రీన్ ఎనర్జీ' కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని మాట్లాడారు. కృత్రిమ మేధ క్వాంటమ్ కంప్యూటింగ్‌లో మరింత నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ ఐటీ-ఐలను దత్తత తీసుకొని, ఆధునిక సాంకేతికతపై శిక్షణ ఇస్తున్నాయని తెలిపారు. 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నాం. నా పాదయాత్రలో ఎక్కడ చూసినా మహిళా ఉద్యోగులు కనిపించారు. కియా వచ్చాక వేలమంది మహిళలకు ఉపాధి దొరికింది. పిల్లలను బాగా చదివించుకునేందుకు మహిళలు కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగాలు చేస్తేనే ఇంటా బయటా వారికి గౌరవం పెరుగుతుందని మంత్రి లోకేశ్ అన్నారు.

## హైదరాబాద్‌లో డికె శివకుమార్

### మర్యాదపూర్వకంగా కలిసిన రాజగోపాల్

హైదరాబాద్,ఆగస్టు6 : కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బస చేసిన డికెతో ఓ ప్రైవేట్ హోటల్లో.. భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్‌లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగాని-కై-నా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్, రాజగోపాల్ రెడ్డిల భేటీ- ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే గురువారం డీకే శివకుమార్, సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు- సమాచారం.

## ఉత్తరాఖండ్ వరదల్లో 28మంది కేరళ పర్యాటకుల గల్లంతు

డెహ్రాడూన్,ఆగస్టు6 : ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలోని ధరాలి, సుఖీ అనే గ్రామాలను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షం కారణంగా మెరుపు వరద ధరాలి గ్రామాన్ని సగం తుడిచిపెట్టేసింది. కళ్లముందే ఇళ్లు, వాహనాలు కొట్టు-కుపోయాయి. ప్రాణాలు రక్షించుకునేందుకు పరుగెత్తుతున్న వారిని వరద రాకాసిలా ముంచెత్తింది. దీంతో పదుల సంఖ్యలో జనాలు బురదలో కూరుకుపోయారు. ఇండ్లు, హోటళ్లను బురద ముంచెత్తింది. దాదాపు 25 హోటళ్లు కొట్టుకుపోయాయి. వరద కారణంగా ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు- అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు- తెలుస్తోంది. ఉత్తరకాశి నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, సహాయక బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారీ వరదలతో కొట్టు-కుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే, కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

# సంపాదకీయం

## ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి !

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా – అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పీ ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# తెలంగాణ ఉద్యమ పితామహుడు



### ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా

వరంగల్,ఆగస్ట్6 : తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించడం ద్వారా ఆజన్మాంతం తెలంగాణ కోసం పరితపించిన ధీశాలి దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్. మన వనరులపై మనకే పూర్తి అధికారం కావాలని రావాలని గొంతెత్తి పోరాడారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలి అంటూ విన్నవించారు. తెలంగాణలో అభివృద్ధి నత్తనడకన కొనసాగుతూ ఉంది. నీళ్లలో మన వాటా తేలిన తర్వాత జలవనరుల విషయంలో స్వేచ్ఛ ఉంటుంది. స్వయం పాలనలో శ్వాసిస్తాం, ఇతరుల పాలనలో యాచిస్తూ ఉన్నాం అని నిర్మొహమాటంగా చెప్పారు. తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్లు–నిధులు–నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్ట్ 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి, లక్ష్మీకాంతారావు దంపతులకి జన్మించారు. తెలంగాణ కోసం ఆజన్మాంతం బ్రహ్మచారిగానే ఉండిపోయారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం కలిగి తెలంగాణ గొంతుకను అనేక సందర్భాల్లో అనేక చోట్ల వినిపించారు. బెనారస్ యూనివర్శిటీ– నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసారు. 1975 నుంచి 1979 వరకు సీకేయం కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా సేవలు అందించారు. పాఠశాల దశలోనే 'ఇడ్లీ సాంబర్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేసారు. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. తరవాత 1995లో మలి దశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో ఉద్యమానికి ఊపిరి ఊదింది. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. 2009 డిసెంబరు 23న శాసనసభ తీర్మానం ద్వారా రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తామన్న చిదంబరం ప్రకటనతో తెలంగాణలో ఆందోళనలు ప్రారంభం అయ్యాయి. ఆ ప్రకటనతో జయశంకర్ సార్ తీవ్ర స్థాయిలో మనస్తాపం చెందారు. పల్లె, పట్టణాలను ఉద్యమం వైపు మళ్లించి సామాజిక రాజీనామాలు, ఛలో అసెంబ్లీ ఉద్యమ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచారు. తెలంగాణ మేధావులతో చర్చించి, కవులు, కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయ, ఉద్యోగులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల ప్రతినిధులు, అన్ని కుల సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకి తీసుకుపోయారు. అయితే తెలంగాణ ఏర్పాటును కళ్లారా చూడకుండానే జయశంకర్ సార్ క్యాన్సర్‌తో బాధపడుతూ 2011 జూన్ 21న కన్నుమూశారు. తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ సార్ సేవలను గుర్తించి ఆయన పేరు మీద అగ్రికల్చరల్ యూనివర్సిటీ–, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు– చేసింది. ఆయనకు తెలంగాణ తల్లి ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

# అందాల పోటీలు పెట్టడం కాదు

### స్త్రీలను గౌరవించండి : మెతుకు ఆనంద్

హైదరాబాద్,ఆగస్టు6 : అందాల పోటీలు పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదు.. ముందు స్త్రీలు, మహిళా ప్రతినిధులను గౌరవించడం నేర్చుకోండి అని కాంగ్రెస్ నేతలను మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బాలాపూర్‌లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశపూర్వకంగా అవమానించడం విచారకరం అని ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రా రెడ్డి.. ప్రోటోకాల్ పాటించకుండా ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని వేదిక మీద కూర్చోబెట్టి, తనకు చోటు లేకపోవడంతో అధికారిక కార్యక్రమంలో ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే, అందులోనూ మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి మీదకు దూసుకురావడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు దక్కుతున్న గౌరవానికి నిదర్శనం అని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ఒక ఆడబిడ్డకు ఇంత అవమానం జరుగుతుంటే చూసి చూడనట్టు వ్యవహరించిన బాధ్యతరహిత మంత్రి శ్రీధర్ బాబు అని ఆనంద్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే అని చూడకుండా గతంలో కూడా నిండు సభలో కించపరిచారు. రాజ్యాంగపరమైన నియమాలకు అనుగుణంగా, సబితా ఇంద్రారెడ్డికి పూర్తి భద్రత కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ నాయకులకు భయపడి రక్షణ కల్పించలేకపోయారు. ప్రభుత్వం తరపున జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సైతం గాంధీ భవన్‌లో జరిగే రాజకీయ కార్యక్రమంలాగా కాంగ్రెస్ పార్టీ మార్చేసిందని ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం నాడు మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఆడవారు ఏ రంగంలోనైనా రాణిస్తారని, రాజకీయాల్లోకి మహిళలు కూడా రావాలని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ముందు మీరు మహిళలను గౌరవించండి. రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా, టీవీ చర్చా కార్యక్రమాల్లో, మీడియా సమావేశాల్లో మహిళల హుందాతనానికి భంగం కలిగించేలా మీరు వ్యాఖ్యానిస్తుంటే, మీ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు మిమ్మల్ని అనుసరిస్తూ.. మహిళలను ప్రత్యక్షంగా వేదికలపైన సైతం కించపరుస్తూ శునకానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.



# అమ్మతనాన్ని అమ్ముకున్న నమ్రత

### ఫర్టిలిటీ సెంటర్లపై నమ్మకం కోల్పోయేలా చేసిన సృష్టి


హైదరాబాద్,ఆగస్ట్6 : అమ్మతనాన్ని కూడా అమ్ముకోవడమెలాగో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చూపించారు. ఇందులో బయటపడ్డ నిజాలు ఇప్పుడు విపరీత ధోరణలును బయటపెట్టాయి. ఇలాంటి సెంటర్లు ఎన్ని ఉన్నాయో వాటి కార్యకలాపాలపైనా దృష్టి సారించాలి. సరోగసీ పేరుతో ఇతరల పిల్లలను అప్పగించి లక్షల్లో దండుకోవడమనే వ్యాపారంలో నమ్రత బాగా ఆర్జించారు. కొన్నేళ్ల క్రితమే మోసాలు బయటపడి నమ్రత లైసెన్స్ రద్దు కావడంతో ఆమె ఇతర వైద్యులను బినామీగా పెట్టుకుని వారి పేరిట లైసెన్స్ తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్ణాటక, ఒడిసా, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో సృష్టి ఫర్టిలిటీ– సెంటర్ శాఖలు నిర్వహిస్తున్నట్లు– పోలీసులు గుర్తించారు. ఎంతోమంది దంపతులను సరగసీకి ఒప్పించిన డాక్టర్ నమ్రత.. ఒక్కో జంట నుంచి రూ.30 నుంచి రూ.50 లక్షల వరకు దోచుకున్నట్లు– పోలీసులు గుర్తించారని తెలిసింది. అనేక కోణాల్లో విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తుండగా ఇప్పటికే నాలుగు ఎఫ్‌ఐఆర్‌లు నమోదైనట్లు– పోలీసులు తెలిపారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది. నమ్రత ముఠాలో కీలక పాత్ర పోషించి కల్యాణి, సంతోషిలను పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటికే 15 మందిని అరెస్టు చేయగా.. మరికొందర్ని అరెస్టు చేయవచ్చని సమాచారం. ఈ క్రమంలో పోలీసుల విచారణలో సికింద్రాబాద్ సృష్టి ఫర్టిలిటీ– సెంటర్ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ప్రధాన నిందితురాలు, ఆ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆమెను ఐదు రోజులు కస్టడీకి తీసుకుని విచారించిన గోపాలపురం పోలీసులు... సృష్టిలో మోసాలపై కీలక విషయాలు రాబట్టినట్లు– తెలిసింది. మంగళవారం పోలీసు కస్టడీ ముగియడంతో ఆమెను మేజిస్ట్రేట్ ఎదుట హాజరపరిచి, తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు, సోమవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న బినామీ డాక్టర్ విద్యుల్లతను పోలీసులు విచారించి సృష్టిలో మోసాలపై కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఇటీవల నమ్రత రాజస్థాన్‌కు చెందిన గోపాల్ సింగ్ దంపతులను సరగసీ పేరిట నమ్మించి.. మోసగించిన విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఒడిసా దంపతులకు పుట్టిన బిడ్డను రూ.90 వేలకు కొన్న నమ్రత.. ఆ బిడ్డను రాజస్థాన్ దంపతులకు రూ.35 లక్షలకు విక్రయించింది. సరగసీ పేరుతో శిశు విక్రయాలకు పాల్పడుతున్న నమ్రతకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలతో సంబంధాలు ఉన్నట్లు– పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిసింది. ఆ ముఠాలకు బట్టి రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు చెల్లించి చిన్నారులను కొంటు–న్నట్లు– గుర్తించారు. ఆ పిల్లల్నే సరగసీ ద్వారా పుట్టినట్లు నమ్మించి పిల్లలు లేని దంపతుల నుంచి రూ.30 నుంచి 50 లక్షలు తీసుకుంటున్నట్లు తేలింది. ఈ దందాలో హర్ష, పవన్, నందిని అనే వ్యక్తులు కీలకంగా వ్యవహరించినట్లు– పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ ఒక్క కేసు ఆధారంగా మిగతా ఫర్టిలిటీ సెంటర్ల తీరును పరిశీలించాలి. వాటి కార్యకలాపాలపై దృష్టి సారించాలి.

### బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ డ్రామాలు : ఎంపీ వద్దిరాజు

న్యూఢిల్లీ,ఆగస్టు6 : బీసీలను రిజర్వేషన్ల పేరుతో మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పూనుకున్నదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది అని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక దిక్కుతోచని స్థితిలో రేవంత్ రెడ్డి మంత్రిమండలిని, పార్టీ ఎమ్మెల్యేలను, బీసీ సోదరులను వెంటబెట్టుకుని వచ్చి జంతర్ మంతర్ వద్ద డ్రామా చేస్తుండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నాలు, డ్రామాతో ఏ మాత్రం లాభం లేదు, బీసీలకు ఒరిగేదేమీ ఉండదు అని పేర్కొన్నారు. రాజ్యాధికారంలో మా న్యాయమైన వాటా కోసం, హక్కుల సాధనకు ఇటువంటి ధర్నాలు,ఉద్యమాలు ఎన్నో చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలినాళ్లలోనే మహానేత కేసీఆర్ మహిళలు, బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపారు. బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందంటే, సముచిత గౌరవం దక్కిదంటే అది కేసీఆర్ సుపరిపాలనలోనే అని పేర్కొన్నారు. మోసపు మాటలు చెప్పి, 432 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుండు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మున్నూరు కాపు, ముస్లిం, లంబాడ, రజక, యాదవ్, కుర్మ కులాల వారికి చోటు లేకపోవడం బాధాకరం. రేవంత్ రెడ్డి ఆదరాబాదరాగా బీసీ కులాల కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి ఏడాదిన్నర పూర్తయినా కూడా అణా పైస విడుదల చేయలే అని మండిపడ్డారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉంటే రాహూల్ గాంధీ పార్లమెంటులో గళమెత్తాలి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలి. లోకసభ, రాజ్యసభల్లో కలిపి కాంగ్రెస్, ఇండియా కూటమికి 300 మందికి పైగా సభ్యులు ఉన్నారు, కేంద్రాన్ని ఒప్పించి బీసీ బిల్లు పెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుంది,

# దుష్టులతో స్నేహం

బైబిల్ కథా ఘట్టాల్లో కనాను అనే ప్రాంతానికి చాలా ప్రాధాన్యం ఉంది. అయితే యాకోబు కాలానికి అది భ్రష్టమైపోయింది. అక్కడి ప్రజలు అబద్ధపు దేవుళ్లను ఆరాధించేవారు. ఆలుమగల బంధాలు పటాపంచలయ్యాయి. ఈ నేపథ్యంలో యాకోబు గానీ, అతని సంతానం గానీ కానాను ప్రాంతంలో తిరగడానికే ఇష్టపడేవారు కాదు. అయితే యాకోబు గారాలపట్టి దీనా మాత్రం ఆ ప్రాంత యువతులతో పరిచయం పెంచుకుంది. ఒకరోజు అక్కడి వాళ్లను పలకరించడానికి వెళ్లింది. అక్కడే ఉన్న షెకెము అనే వ్యక్తి దీనాను బలవంతం చేయబోయాడు. విషయం తెలిసిన దీనా పన్నెండు మంది సోదరులు.. షెకెము ఉన్న పట్టణంపై అకస్మాత్తుగా దాడి చేశారు. షెకెమును, అతని సోదరులను, ఇతర పురుషులందరినీ చంపేశారు. తన కుమారులు అలా చేసినందుకు యాకోబుకు చాలా కోపం వచ్చింది. ఈ కష్టమంతా ఎలా మొదలైంది? దీనా దేవుని నియమాలను పాటించని ప్రజలతో సావాసం చేయడం మూలంగానే ఇదంతా జరిగిందని ఆయన అభిప్రాయపడ్డాడు. కాబట్టి, మనం స్నేహితులను ఎంచుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. దుష్టులతో స్నేహం వల్ల కలిగే నష్టాలు పూడ్చుకోలేమని గుర్తెరగాలి.



ఆధ్యాత్మికం

## జయశంకర్ సర్ త్యాగం చిరస్మరణీయం

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్ గారి జయంతి పురస్కరించుకుని పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో వారి త్యాగం చిరస్మరణీయమని తెలుగు, ఇంగ్లీషు,హిందీ, ఉర్దూ,భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ గారు తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మట్టికరిపిస్తాం

## ఇదే ఊపుతో కార్యకర్తలను గెలిపిస్తాం

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి మంచి ఆధరణ లభిస్తోందని, ఇదే జోరును కొనసాగించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను మట్టి కరిపిస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు పర్యటన విజయవంతం చేసిన పెద్దపల్లి జిల్లా కార్యకర్తలు, నాయకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఓటమిని ముందే గుర్తించిన కాంగ్రెస్ నాయకత్వం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడానికి జంకుతోందని ఎద్దేవా చేశారు. బిసి రిజర్వేషన్ పేరుతో చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకాలకు చరమగీతం పాడుతామని స్పష్టం చేశారు. ఎంపిటీసి జడ్పిటీసి, సర్పంచ్, మున్సిపాలిటీ, సింగిల్ విండో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కమలం జెండా ఎగరడం ఖాయమన్నారు. నల్లా మనోహరరెడ్డి చేరిక బిజెపికి అదనపు బలమన్న ఆయన, కాంగ్రెస్, బిఆర్ఎస్, తదితర పార్టీలకు చెందిన మరింత మంది బిజెపిలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని సంజీవరెడ్డి ప్రకటించారు.

## ఇందిరమ్మ ఇంటి కోసం నిరుపేద కుటుంబం ఎదురుచూపులు..



**జమ్మికుంట ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలంలోని జగ్గయ్య పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల రంగమ్మపల్లి లో సాదువా పద్మ - సాదువ స్వామి లకు వీరికి ఒక కుమారుడు వీరు గత కొన్ని సంవత్సరాలుగా కూలినాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వీరికి ఇల్లు కేటాయించబడలేదు. ఈ సందర్భంగా సాదువా పద్మ దంపతులు మీడియాతో తమ గోడును వెలబుచ్చుకున్నారు. ప్రభుత్వాలు మారిన పూరిగుడిసెలో ఉంటున్న మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడని, నిరుపేదలైన మాకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుందని, రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు తమవని, పూరి గుడిసెలో ప్లాస్టిక్ కవర్ కప్పుకొని జీవిస్తున్నామని, చీకటి పడితే విష సర్పాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

## క్షేత్రస్థాయిలో బీఎస్పీని బలోపేతం చేయాలి

**- స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి**
**- బీఎస్పీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన నేతలు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య పిలుపునిచ్చారు.బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరై మాట్లాడుతూ బీఎస్పీ ని మరింత బలోపేతం చేయడానికి వెంటనే మండల,సెక్టార్,బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న తీరును ప్రజలకు వివరించాలని నేతలు కోరారు.అలాగే, బీసీ ప్రజలను మోసం చేయడానికి ఇతర పార్టీలు పడుతున్న కుట్రలను కూడా ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, వెంటనే బీసీ జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి, వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, జిల్లా సీనియర్ నాయకులు గొట్టే రాజు, పొగుల ఆనంద్, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సిపెల్లి కొమురయ్య, రామగుండం ఇన్‌ఛార్జి జింక ఉదయ్, కోశాధికారి మల్లరపు రవికుమార్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారదా, బీవీపీ జిల్లా కమిటీ సభ్యులు మచ్చ రాహుల్, మచ్చ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కాంగ్రెస్ నాయకులు....





**జమ్మికుంట ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడిదల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకున 42% రిజర్వేషన్లు రాజకీయపరంగా స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఉద్యోగ పరంగా విద్యార్థులకు సీట్ల పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్లో అసెంబ్లీలో తీర్మానించి రాష్ట్ర గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రం పంపించిన ప్రతిపాదనలను ఇటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడం వలన ఈరోజు ఢిల్లీలో జంతర్ మంతర్ ఘాటు వద్ద తెలంగాణ బీసీ నేతలందరూ కలిసి ఢిల్లీలో జంతర్ మంతర్ ఘాటు వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బీసీల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు వివిధ హోదాలో ఉండే నాయకులందరికీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు బీసీల పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన కేంద్రం అటువంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తుందని బిజెపి నాయకులకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరడం జరిగింది. రాజకీయ పరంగా స్థానిక సంస్థ ఎలక్షన్లలో జడ్పీ చైర్మన్లుగా జడ్పిటిసిలుగా ఎంపీపీలుగా మున్సిపల్ చైర్మన్ లాగా సర్పంచులుగా ఎంపిటిసిలుగా వార్డ్ నెంబర్లు గా రాజకీయపరంగా బీసీలకు చాలామందికి అవకాశాలు వస్తాయని బీసీ ఉద్యోగులపరంగా విద్యార్థులకు సీట్ల పరంగా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశిని కోటి, దొంత రమేష్, నేరెళ్ల మహేందర్, బాల్సాని రమేష్, తడక శ్రీకాంత్, ఆవుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**సుల్తానాబాద్, ఆగస్టు 06( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జూపల్లి తిరుమల్ రావు సహకారంతో బుధవారం స్థానిక గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు సీమంతంలో భాగంగా చీర, గాజులు, పసుపు, కుంకుమలతో పాటు పండ్లను అందజేశారు. అనంతరం తల్లిపాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. తల్లి సౌభాగ్యాన్ని, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షును కోరుతూ, కడుపులోని బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగడానికి బాలింతలకు సీమంతం నిర్వహించామని తెలిపారు. అలాగే అమృతతుల్యమైన తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు కావలసిన పోషకపదార్థాలు పుష్కలంగా ఉంటాయని, పుట్టిన గంటలోపు శిశువుకు తల్లి పాలు పట్టించడం వలన శరీర భాగాలు త్వరగా, దృఢంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. తల్లిపాలతో దీర్ఘకాల వ్యాది నిరోధక శక్తిగా ఏర్పడి, మంచి టీకాలుగా పనిచేస్తుందని, అలాగే తల్లికి రొమ్ము క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటును నివారించి శరీర బరువును సమతుల్యంగా ఉంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల



సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, ధీకొండ భూమేష్, కోడూరి వెంకటేశం, కన్న రమేష్ గౌడ్, అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప రాణి, టీచర్ జూపల్లి శోభ, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశా కార్యకర్త కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి, కారోబార్ రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ లతోపాటు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా "సీపీఐ" పోరాటం

**◆ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** నీరుపేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కొరకు పోరాడుతున్నది, కేవలం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మాత్రమేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కామ్రేడ్ కత్తుల కొమురయ్య భవన్‌లో జరిగిన పార్టీ కమాన్ పూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. భారతదేశం లోని మొట్ట మొదటిగా ఏర్పడిన పార్టీ భారత కమ్యూనిస్టు అని పేర్కొన్నారు. ఎర్రజెండా పుట్టిందే పేదరికం, బడుగు బలహీన వర్గాల కొరకు కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందని, అనేక మంది అమర వీరుల రక్తంలో తడిసి ఎరుపెక్కిన ఎర్రజెండా కమ్యూనిస్టుల జెండా అన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్ని మారినా పేదరికం మాత్రం మారడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం మతం మాటున ప్రజావ్యతిరేక రాజకీయాలు చేస్తూ, ధనిక వర్గాల, పెట్టుబడి దారుల ఆస్తులు పెంచడానికి పూనుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. దేశంలో కమ్యూనిస్టులు, ముస్లింలు, క్రిస్టియన్లు ఉండొద్దు అనేది బిజెపి ప్రభుత్వ సిద్ధాంతమని ఆరోపించారు. ఇక సిపిఐ పార్టీ ఈ సంవత్సరం డిసెంబర్ 26 వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని, ఈ సందర్భంగా 26న దేశంలోనీ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలుసుకొని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగసభ విజయవంతం చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టి, నిరుపేద కుటుంబాలని ఆదుకుని, ఇచ్చిన



హామీలను నెరవేర్చుకోవాలని ఆయన హితువు పలికారు. ఈ నెల 19 నుంచి 22 వరకు మేడ్చల్ జిల్లాలో జరుగు సిపిఐ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన స్థానిక నాయకులను కార్యకర్తలను కోరారు. అనంతరం పార్టీ స్థానిక నాయకులు కాలనీకి మొదటిసారిగా వచ్చిన జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కు శాలువా కప్పి సన్మానించారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం, నాయకులు ఎల్.ప్రకాష్, జీగురు రవిందర్, బి.శ్యాంసన్, గంధం సాంబశివరావు, బి.అన్నారావు, కె. రాజయ్య, జె.ఆంజనేయులు, పి.సంపత్, బి.రాజు, వెంకటేష్, సారా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాలను సందర్శించిన మునిసిపల్ కమీషనర్..

**జమ్మికుంట జులై 6 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీలలో ముంపు ప్రాంతాలను బుధవారం మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ గతంలో హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన తుడి రవిచందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హౌసింగ్ బోర్డు కాలనీ లో నాలాపై అక్రమంగా కబ్జా చేసిన వారికి టౌన్ ప్లానింగ్ అధికారులచే నోటిసులు జారి చేయాలని ఆదేశించినట్లు అయన తెలిపారు. కబ్జా చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు. అనంతరం జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో వినాయక నిమజనం పనులను బుధవారం మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ పరిశీలించారు. రానున్న వినయక నిమజ్జనానికి అవసరమగు క్రేన్లను వెళ్ళే దారులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ లు నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, దీపిక, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఎరువులు బ్లాక్ మార్కెట్ చేస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోంది

**- బిజెపి మండలాధ్యక్షుడు తిప్పర్తి నిఖేష్**



**గన్నేరువరం, ఆగస్టు 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో బుదవారం బిజెపి నిర్వహించిన సమావేశంలో మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ.....అన్నదాతలు ఎరువుల కోసం అరిగోస పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ సకాలంలో ఎరువులు అందించడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆరోపించారు. రోజుల తరబడి ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్నా రైతులను పట్టించుకున్న నాధుడే కరువవడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు. అన్ని రకాల ఎరువులను సబ్సిడీపై కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంటే బ్లాక్ మార్కెట్ దళారులు,కొందరు వ్యాపారస్తులు అత్యధిక ధరలకు ఎరువులను అమ్ముతూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని రైతులపై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ఎరువుల కొరతను పరిష్కరించేలా దళారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అటికం రామచంద్రం, మచ్చ బాలరాజు, పుల్లెల రాము, నందికొండ సురేందర్ రెడ్డి, కాంతల శ్రీనివాస్ రెడ్డి, స్వామి రెడ్డి, నరసింహ స్వామి,లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలి

◆ ఆసుపత్రి డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదు ◆ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి ◆ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం ఉదయాన్నే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని ప్రతి వార్డు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు.ఔట్ పేషెంట్ విభాగంలో ఉదయం 9.30 తర్వాత ఆరుగురు వైద్యులు ఆలస్యంగా రావడం గమనించి ఇలాంటివి పునారవృతం కాకుండా ఉండాలని మరియు అవసరం అయితే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంట్ మరియు ఆర్. ఎం.ఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని, ఆసుపత్రి వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యుల హాజరు పై సరైన పర్యవేక్షణ ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో పరిశుభ్రత పెంచుకోవాలని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రీమియం రేంజ్ లో సేవలు మరియు పారిశుధ్య సేవలు కూడా ఉండాలని, దీనికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యులు డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే విదంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే సిబ్బంది పేషెంట్లతో మర్యాద పూర్వకంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఆయూష్ ఆసుపత్రి విభాగం పరిశీలించిన కలెక్టర్ రోగులతో అందుతున్న వైద్య సేవలు గురించి చర్చించారు. ఆయూష్ ఆసుపత్రిలో నెల రోజులకు అవసరమైన మందులు కొనుగోలు చేసి అందుబాటులో పెట్టడం జరిగిందని తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

◆ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి,ఆచార్య జయశంకర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డకి అమృతంలాంటివి

◆ తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరం ◆ హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి




**జమ్మికుంట ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలలో భాగంగా పాలిచ్చే తల్లులకి మరియు గర్భవతులకు తల్లి పాల ప్రాముఖ్యత పై హెల్త్ ఎడ్యుకేటరు ఎ మోహన్ రెడ్డి ఆరోగ్య అవగాహన కార్యక్రమమును నిర్వహించినారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకి సంజీవనిలాంటివి మరియు అమృతం లాంటివి అన్నారు. చంటి పిల్లలకి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలను మాత్రమే ఇవ్వాలని, అ తర్వాత అనుబంధ ఆహారం ఇస్తూ తల్లి పాలను రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు ఇవ్వాలని తల్లులకు మరియు గర్భవతులకు అవగాహన కల్పించినారు. తల్లి పాలలో అనేక రకాల పోషకాలు వుంటాయి.తల్లి పాల వలన బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది, న్యూమోనియా, నీళ్ల విరోచనాలు,ఉబకాయం, అలర్జీలు రాకుండా కాపాడుతాయి మరియు తల్లి బిడ్డల మధ్య ప్రేమ, అనుబంధం పెరుగు తుంది అని తల్లులకు తెలియపరిచినారు. అదేవిధంగా తల్లులకు గర్భశాయ మరియు రొమ్ము క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి అన్నారు. తల్లులలో మధుమేహం, అధిక బరువు, మానసిక ఒత్తిడి రాకుండా కాపాడుతాయిమరియు వెంటనే గర్భం రాకుండా తాత్కాలిక కుటుంబ నియంత్రణ విధానంగా పని చేస్తుంది అని పాలిచ్చే తల్లులకు మరియు గర్భవతులకు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమములో యునాని డాక్టర్ మౌనిక, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ,పంచాయతీ సెక్రటరీ రాము, ఫార్మసీ ఆఫీసర్ రాజశ్రీధర్రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ఏఎన్ఎం రమ, అంగన్వాడీ టీచర్స్ రేష్మ, హజరత్ ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, రాజు ప్రధానోపాధ్యాయులు, సుమలత, మణి, మల్లేశ్వరి, రమ మరియు తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## ఏషియన్ ఛాంపియన్ షిప్ లాఠీ పోటీలో విజయం సాధించిన విద్యార్థినులు

**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** నేపాల్లో జరిగిన ఏషియన్ లాఠీ ఛాంపియన్ షిప్ పోటీలలో పటేల్ గూడా ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినుల విజయం. లాఠీ పోటీలలో కార్తికా రెండు గోల్డ్ మెడలు, శ్రీవల్లి రెండు సిల్వర్ మెడల్, శాన్వి శ్రీ ఒక్క గోల్డ్, ఒక్క సిల్వర్ మెడల్ను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు ఎంతో గర్వంగా ఉంది మన దేశం నుండి మమల్ని నేపాల్ ఖాట్మండు లో జరిగిన ఏషియన్ ఛాంపియన్షిప్ లాఠీ పోటీలో పాల్గొని మెడల్స్ సాధించడం చాలా సంతోషంగా ఉంది అలానే మా మీద నమ్మకంతో సహకరించిన మా తల్లిదండ్రులకు ధన్యవాదాలు, ముఖ్యంగా మాస్టర్ మహమ్మద్ అక్బర్ ఖాన్ కి ప్రత్యేక ధన్యవాదాలు ఇలాంటి అవకాశాలు వస్తే ఇంకా ఎన్నో దేశాలతో తలపడి విజయం సాధిస్తామని అన్నారు.




## ఘనంగా ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**జమ్మికుంట ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయ శంకర్ సార్ చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రొ. జయశంకర్ సార్ ఆశయాల సాధన కోసం విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్- ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు కుమార్ , స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకాడమిక్ - కోర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, ఉమాకిరణ్ , రాజ్ కుమార్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుష్మా, డాక్టర్ రవి ప్రకాష్, ప్రశాంత్ , రమేష్ వాలంటీర్లు, విద్యార్థులు తదితదరులు పాల్గొన్నారు.

## భద్రాచలంకు పాదయాత్రగా వెళ్తున్న బృందాన్ని సన్మానించిన బి జె పి బైండ్ల కుమార్



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** సదాశివపేట్ ఆంజనేయస్వామి దేవాలయం నుండి భద్రాచలంకు పాదయాత్రచేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణుమాధవ్ యొక్క బృందాన్ని పటాన్ చెరువు ఓఆర్ఆర్ దగ్గర కలిసి పాదయాత్ర చేస్తున్న బృందాన్ని సన్మానించిన టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్. హిందు ధర్మంపై జరుగుతున్న అసాంఘిక శక్తుల దాడులను నిరసిస్తూ హైందవ సంస్కృతి సాంప్రదాయల ను కాపాడాలని లోక కళ్యాణం ఆకాంక్షిస్తూ చేపట్టిన ఈ పాదయాత్ర ఏ ఆటంకాలు కలగకుండా విజయవంతం కావాలని శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఉంటాయని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ దేవేందర్ గౌడ్ న్యాయవాది, బిజెపి సీనియర్ నాయకులు ఎం రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్కు కార్మికుల నివాళి



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా ఓసీపీ.3 ప్రాజెక్టు ఎస్.అండ్.డి సెక్షన్ కార్మికులు, బుధవారం ప్రొఫెసర్ కె.జయశంకర్ సార్ కు నివాళి అర్పించారు. సార్ జయంతి సందర్భంగా ఉదయం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) పిట్ కమిటి కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్.అండ్.డి సెక్షన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక నాయకులు, సభ్యులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇంకా ఈ జయంతి కార్యక్రమంలో సంఘం నాయకులు బొడ్డు రమేష్, ప్రవీణ్, తోట కొమురయ్య, కందుల కుమార్, చంద్రమౌళి, ప్రభాకర్ రెడ్డి, ననువాలా రాకేష్, అశోక్, సురేష్, కృష్ణ, సుంకరి వెంకటేష్, రామకృష్ణ, కొప్పుల శ్రీను, నవాజ్, ఓదెలు, కోట శ్రీనివాస్, లింగమూర్తి, దాతు శ్రీనివాస్, సానవయి చందు, సెక్షన్ కార్మికులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తీర్ణైన వారికి అవకాశం..

- ఆసక్తిగల కొత్త అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలి



**శామీర్ పేట, ఆగస్టు 06 (ది క్రైమ్ న్యూస్):** శామీర్ పేట ప్రభుత్వ ఐటిఐ, ఆధునిక సాంకేతికత కేంద్రంలో ఈ సంవత్సరం ఆగస్టు 6 తారీకు నుండి 8 తేదీ వరకు అడ్మిషన్స్ కొరకు నోటిపికేషన్ జారీ చేయడం జరిగిందని ఓ ప్రకటనలో తెలియజేశారు. బుధవారం శామీర్ పేట మండలంలోని ఆసక్తిగల కొత్త అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికీ నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్ళీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదు, వారు వాక్ ఇన్కు హాజరు కావాలి. అర్హత, 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన వారు ఐటిఐలలో ప్రవేశం పొందవచ్చు. వయస్సు, విద్యా సంవత్సరం ప్రారంభ తేదీ నాటికి అంటే 01-08-2025 నాటికి 14 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు ప్రవేశానికి అర్హులు, దశ మరియువ దశలో దరఖాస్తు చేసుకున్న, ప్రవేశం పొందలేని అభ్యర్థులందరూ ప్రవేశం కోసం నేరుగా వాక్ ఇన్ చేయవచ్చు. 2025 సిషన్ కోసం తమ దరఖాస్తును గతంలో సమర్పించి ధృవీకరించబడని అభ్యర్థులు ప్రత్యక్ష వాక్ ఇన్ అడ్మిషన్లకు అర్హులు ఏ టీ సి/ఐ టీ ఐ లలో ప్రవేశం కోసం ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి. ఆన్లైన్ దరఖాస్తు లేకుండా ఏటీసి, ఏటీసీలు ప్రైవేట్ టీమ్ లలో ప్రవేశం పరిగణించబడదు. ఆన్లైన్ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి వెబ్సైట్ చిరునామా నిర్దిష్ట ప్రభుత్వంలో ప్రవేశం కోరుకునే అభ్యర్థులు పోర్టల్ నుండి పొందిన ఆన్లైన్ డౌన్లోడ్ చేసిన దరఖాస్తు ఫారమ్ తో పాటు అన్ని అసలు సర్టిఫికేట్లతో సంబంధిత్యలకు హాజరు కావాలి, మధ్యాహ్నం 01.00 గంటల వరకు స్వీకరించిన దరఖాస్తులు ఆ రోజు వాక్ ఇన్ అడ్మిషన్ల కోసం పరిగణించబడతాయి శామీర్ పేట ప్రభుత్వ ఐటీఐ లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం కోరుకునే అభ్యర్థులు ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు హాజరు కావాలని తెలిపారు. పిట్టర్, ఎలక్ట్రిషియన్ నూతనంగా ఏర్పడిన ట్రేడ్లు శిక్షణ పొందుటకు ఏటీసీ సీఎన్ సీ మిషన్ టెక్నిషియన్ మెకానిక్, ఎలక్ట్రికల్, వెహికల్ ఇంజనీరింగ్, డిజైన్ టెక్నిపియన్, వర్చువల్ అనలైసిస్ అండ్ డిజైనర్ ఇండస్ట్రీస్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్ కూడా ఉన్నాయన్నారు.

## మృతుల కుటుంబాలకు పొదుపు సంఘ సొమ్ము అందజేత





**తిమ్మాపూర్, ఆగస్టు 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని ఆదిత్య పురుషుల పొదుపు సంఘ సభ్యులు న్యాలం హరీష్, పెంటమీది వెంకటేష్ ఇటీవల మరణించగా బుధవారం సంఘ సమావేశం నిర్వహించి సంఘంలో హరీష్ జమచేసుకున్న పొదుపుల మొత్తం 1,02,463రూపాయలను తన భార్య దివ్యకు, వెంకటేష్ జమ చేసుకున్న పొదుపుల మొత్తం 88,018రూపాయలను తన భార్య పద్మకు సంఘ అధ్యక్షులు మాధన వీరయ్య, ఉపాధ్యక్షులు చౌదరి పర్శరాములు అందజేశారు. సమావేశంలో సంఘ పర్యవేక్షకులు వావిలాల అంజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు చిలుకూరి రాజు, మాధన శ్రీనివాస్, జక్కని సతీష్, రామిడి జగ్గారెడ్డి, జనగాం రమేష్, జక్కుల రమేష్, చిలుకూరి సంపత్, కసాడి కుమార్, వోరుగంటి సంతోష్ రెడ్డి,తుమ్మేటి రాజిరెడ్డిగణకులునాయిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జయశంకర్ 91వ జయంతి వేడుకలను ఘనంగా..

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**





**శామీర్ పేట కలెక్టరేట్, ఆగస్టు 06 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికి ఆచరణీయమని, ఎంతో స్ఫూర్తి దాయకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయశంకర్ 91 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా కలెక్టరు జ్యోతి ప్రజ్వలన గావించి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఉద్యోగి, పౌరుడు ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తే, అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీరాణీ, ఎఓ రాంమోహన్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్నా విజయవంతంలో భాగస్వాములైన నియోజకవర్గ బిసి నాయకులు




**మానకొండూర్, ఆగస్టు 6,(ది క్రైమ్ న్యూస్):** బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పార్లమెంటులో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని పెట్టిన బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన నిరసన దర్నాలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల బీసీ నాయకులు పాల్గొనడంతో దర్నా విజయవంతమైంది.మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి పోతుగంటి శ్రీనివాస్, తమ్మనవేణి రాముల యాదవ్, కానిగంటి మల్లికార్జున్, బుర్ర తిరుపతి గౌడ్, వాసాల తిరుపతి, గోపి పాల్గొని దర్నా విజయవంతానికి భాగస్వాములయ్యారు.

## అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపు

**- సమాచారంతో పట్టుకున్న పోలీసులు**



**ధర్మారం, ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్):** అందిన సమాచారం మేరకు అక్రమంగా నిలువ చేసిన ఇసుకను గుర్తించి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినట్టు ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు. ధర్మారం మండలంలోని సాయంపేట గ్రామ శివారు లో ఇసుక డంపు ని గుర్తించి, సుమారు 16 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక ను రెవెన్యూ అధికారులకు తగు చర్యల గురించి అప్పగించినట్టు తెలిపారు. పట్టుకున్న ఇసుకను గ్రామంలో గురువారం రోజున వేలం వేస్తున్నట్టు మండల ఇంచార్జ్ నయాబ్ తహసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.తనిఖీ లోఎస్సై తో పాటు పోలీసులు రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## ముత్తారంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**ముత్తారం.ఆగష్టు.06.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,మండల ప్రజా పరిషత్,తహసిల్దార్ కార్యాలయాలలో ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి అని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఆయనతోనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, తాసిల్దార్ మధుసూదన్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.ఎల్.ఎన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి

**• ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ**





**ధర్మపురి, ఆగస్టు 6, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ నెల 13న హైదరాబాదులో జరిగే మహా గర్జనను విజయవంతం చేయుటకై వికలాంగులు మరియు చేయూత పింఛనుదారుల మహా గర్జన సన్నాహక సదస్సు ధర్మపురిలోని ఎస్ హెచ్ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతుందని ఇప్పటికి ప్రజల కు ఇచ్చిన హామీల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో వికలాంగులను వితంతువులను వృద్ధులను అర్హత కలిగినటువంటి ప్రతీ పింఛనుదారులను నేత గీత ఇలా వీరందరినీ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయడం జరిగిందని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఫించన్ దారులందరికి ఇప్పటికీ వరకు ఒక్కొక్కరికి 40,000 నష్టం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసినటువంటి మాట రెండు వేల రూపాయలు ఉన్న పెన్షన్లు 4000 అని, 4000 పింఛన్లుగా ఉన్నవి 6000 అని, పూర్తిగా కదలలేకుండా ఉన్నటువంటి వ్యక్తులకు 15000 పెంచి ఇస్తానని చెప్పడం జరిగిందని ఈ హామీలన్నీ కాంగ్రెస్ నేతలకు గుర్తుందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఫించన్ దారుల అవస్థలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని యెడల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా వీళ్ళ ఆవేదనలు వినేలా హైదరాబాదులో భారీ బహిరంగ సభ ఉంటదని ప్రభుత్వం ను ఆయన హెచ్చరించారు. ఇక్కడి స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఒక జాతి బిడ్డగా విజ్ఞప్తి చేస్తున్న ఫించన్ దారుల సమస్యను పరిష్కరించే విధంగా మీ ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల అధ్యక్షులు చందోలి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అసెంబ్లీ జిల్లా రాష్ట్ర నాయకులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పారిపేల్లి రాజమలయ్యా, రాయిళ్ళ రవికుమార్, అసెంబ్లీ అధ్యక్షులు చిర్రా లక్ష్మణ్, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి అరికిల్లసతీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓపెనపల్లి సతీష్, విహెచ్పి సభాధ్యక్షులు గొల్లపల్లి శ్రీధర్, విహెచ్పి జాతీయ అధ్యక్షులు గోపాలరావు, విహెచ్పి జిల్లా అధ్యక్షులు లంక దాసరి శ్రీనివాస్, ధర్మపురి మండల అధ్యక్షులు ముత్తునూరి మహేష్, పులి ప్రేమిత్, పలువురు అనుబంధ సంస్థ ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంట్రాక్టు పనులను అడ్డుకుని భూ నిర్వాసితుల "నిరసన"





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని పోతన కాలనీలో సింగరేణి యాజమాన్యం ఇటీవలే నూతనంగా నిర్మించిన, కమ్యూనిటీ హాలు, పార్కు లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక భూ నిర్వాసితులు బుధవారం నిరసన చేపట్టారు. ఉదయం కమ్యూనిటీ హాలు, పార్కు లకు వచ్చిన భూ నిర్వాసితులు, ఇక్కడ ఇతర ప్రాంతాలకు చెందిన కాంటాక్ట్ కార్మికులు పనులు చేయడాన్ని వ్యతిరేకిస్తూ అడ్డుకున్నారు. ఇక ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. కమ్యూనిటీ హాల్, పార్క్ లలో పనిచేయుటకు భూ నిర్వాసితులకు ప్రాధాన్యతనిచ్చి ఉపాధి అవకాశం కల్పించాలని అన్నారు. ఇక్కడి పనులు స్థానికులకు కాకుండా, సంబంధిత కంపెనీ అధికారులు సహకారంతో సంబంధిత కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు కార్మిక సంఘం ముసుగు కప్పుకున్న కొందరు నాయకులు సిండికేట్ గా ఏర్పడి, స్థానికేతరుల వద్ద లక్షల రూపాయలు దండుకొని స్థానికేతరులతో ఇక్కడ పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే భూములు కోల్పోయి ఉపాధి లేక రోడ్డున పడిన స్థానికులకు ఉపాధి కల్పించకుండా నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని, దీన్ని వ్యతిరేకిస్తూ స్థానిక నిర్వాసితులు చేపట్టిన నిరసనకు మద్దతునిస్తూ పనులను బహిష్కరించాలని ఆయన పనులు నిర్వహిస్తున్న స్థానికేతర కార్మికులను కోరారు. ఇదే విషయమై తాము ఇది వరకే సంబంధిత సింగరేణి ఏరియా జీఎం దృష్టికి తీసుకువెళ్లగా, స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారన్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో సంబంధిత కంపెనీ యాజమాన్యం మాయమాటలతో లక్షలు దండుకుంటున్న దళారుల వ్యవహారానికి అడ్డుకట్ట వేసి ఇక్కడ స్థానికులకే పనులు కల్పించాలని లేనట్లయితే, కమ్యూనిటీ హాలు, పార్క్ ల గేట్లకు తాళాలు వేసి, ఏరియా భూనిర్వాసితులంతా ఏకమై ఆందోళన ఉధృతం చేస్తామని తిరుపతి రెడ్డి హెచ్చరించారు. ఇక ఈ నిరసన కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు సిద్ద రజిత, కోట శ్రీజ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భూనిర్వాసితులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం కలిగించాలి

- **సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ**
- **ఉదయం 9 నుంచి మధ్యాహ్నం1 గంట వరకు ఓపి సేవలు నిర్విరామంగా జరగాలి**
- **వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.టీబీ ముక్త్ భారత్, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ పరిధిలో లక్ష్యాలను నిర్దేశించుకొని లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. ప్రతి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు. మనం తక్కువ ఇండ్లు కవర్ చేసినా నాణ్యతతో చేయాలని, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.సీజనల్ వ్యాధులు నియంత్రణ కోసం అవసరమైన చర్యలు పటిష్టంగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషంట్ వచ్చే రోగులకు వ్యాధి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. 102 వాహనాల ద్వారా గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న యంత్రాల మరమ్మత్తులు ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 11న జరిగే నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కట్టుదిట్టంగా జరగాలని, 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు మందులు పంపిణీ చేయాలని, ఆ రోజు మిస్ అయిన పిల్లలకు ఆగస్టు 18న తప్పనిసరిగా మందు అందేలా చూడాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో ఎక్కువ గా ఆరోగ్య శ్రీ ఆపరేషన్ లు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమయపాలన పాటించాలని, ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట తప్పని సరిగా జరగాలని అన్నారు. జనరల్ మెడిసిన్ విభాగంలో పని తీరు మెరుగ్గా ఉండాలని అన్నారు. రోగులు, కుటుంబ సభ్యులతో వైద్యులు , సిబ్బంది మర్యాదతో ప్రవర్తించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు చాలా బాగుందని, ఇంకా మెరుగైన సేవలు అందించే సామర్థ్యం మన దగ్గర ఉందని ఆ దిశగా అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

◆ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని.. ◆ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





**శామీర్ పేట కలెక్టరేట్, ఆగస్టు 06 (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులు మనసులోని భయాన్ని బిడియాన్ని వదిలి తమ ఆలోచనలను అందరి ముందు చెప్పినప్పుడే వారి శక్తి సామర్థ్యాలు సృజనాత్మకత మెరుగవుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారు లకు సూచించారు. మూడు చింతలపల్లి మండలంలోని జగ్గం గుడాలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటిస్తూ బోర్డుపై లెక్కలను బోధించారు గణితాన్ని అర్థం చేసుకొని ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారు.వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు స్టోర్ రూమ్ ను వంటగదిని ఆహారాన్ని పరిశీలించారు. ఏ ఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%శ%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముడ్చింతలపల్లి ఎమ్మార్వో ప్రిన్సిపల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ

**ధర్మపురి,ఆగస్టు6, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ధర్మపురిలో రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమంను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ అందించేందుకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (ఆర్.ఐ.ఏ.) కార్యక్రమం 2025-26 విద్యా సంవత్సరంలో జగిత్యాల జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 7, 8, 9 తరగతులకు చెందిన 200 మంది విద్యార్థులు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారని ఆయన వివరించారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయబడ్డాయని అలాగే, పాఠశాలకు రోబోటిక్స్ కిట్లు అందజేయబడ్డాయని, తద్వారా విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని అభ్యాసంలోకి తీసుకువెళ్లగలుగుతారని. శిక్షణ అనంతరం విద్యార్థులు ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లు తీసుకోవడంతో పాటు, స్థానిక మరియు వార్షిక రోబోటిక్స్ ప్రదర్శనల్లో పాల్గొనే అవకాశాన్ని పొందనున్నారని ప్రధానోపాధ్యాయు శ్రీనివాస్ పేర్కొన్నారు. పాఠశాలల్లో రోబోటిక్స్ శిక్షణను విజయవంతంగా నిర్వహించడంలో జగిత్యాల ప్రభుత్వ మహిళ కళాశాల విద్యార్థులు మరియు సోహం అకాడమీ నిపుణులు కీలక పాత్ర పోషించారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం గాయిఎ ~ సైట్ సంస్థ స్పాన్సర్‌షిప్‌తో నిర్వహించ బడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి, పాఠశాల స్థాయిలో ఆవిష్కరణలకు దారితీయడమే మా ప్రధాన లక్ష్యం" అని సోహం అకాడమీ



ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలలో సోహం అకాడమీ, తెలంగాణ రాష్ట్రంలోని 24 జిల్లాల్లోని 419 పాఠశాలల్లో 77,924 మంది పాఠశాల విద్యార్థులకు మరియు 3,392 మంది డిగ్రీ విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణను అందించిందని వారు వివరించారు. రాష్ట్రాన్ని రోబోటిక్స్ విద్యా అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దడంలో అకాడమీ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా విద్యా అధికారి రాము, జిల్లా విజ్ఞాన అధికారి రాజశేఖర్, ఉపాధ్యాయులు మరియు జి .డి.సి. ఉమెన్స్, జగిత్యాల సిబ్బంది కీలక పాత్ర పోషించారని వారికి మా పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దిగులుగా ఆకాశం వైపు అన్నదాత చూపు

- ◆ వరుణ దేవా కరుణించవా..
- ◆ నారున్నా నీరు లేక తిప్పలు
- ◆ కాళేశ్వరం ఉన్నా.. కాలువ నీళ్లుసున్నా
- ◆ అంగట్లో అన్ని.. అల్లుడి నోట్లో శని
- ◆ వర్షాల కోసం ఎదురుచూపులు
- ◆ చినుకు జాడ లేక చిన్నబోతున్న రైతన్న



### మండుతున్న ఎండలతో ఎండుతున్న పంటలు, ఆగిపోయిన నాట్ల పై ది క్రైమ్ న్యూస్ అందిస్తున్న స్పెషల్ స్టోరీ మీ కోసం....

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లాలో ఎటు చూసినా ఎండాకాలన్ని మించి దంచి కొడుతున్న ఎండలతో పంటచేలన్నీ వాడిపోతున్నాయి. రోకండ్లు పగిలే రోహిణిలో వర్షాలు పడడంతో నడి ఎండల్లో వానా కాలాన్ని చూడాల్సి వచ్చింది. అసలేరు ( ఆశ్లేష) మఘ లాంటి కార్తెల్లో ముసుర్లు ఉండాల్సింది పోయి ఎండాకాలాన్ని మించి వేడిని భరించాల్సి వస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా అసలు వర్షాకాలం ఆనవాళ్లు కూడా కనబడడం లేదు. మొక్కలు మొలిచే సమయంలో వానదేవుడు ముఖం చాటేయడం మూలంగా విత్తనాలు మొలకెత్తక రెండు మూడు సార్లు నాటాల్సి రావడంతో అడ్డగోలు పెట్టుబడి భారాన్ని మోయాల్సి వచ్చింది. ఆ తర్వాత కురిసిన కొద్దిపాటి వర్షానికి ఊపు అందుకున్న వారి నాట్లు ప్రస్తుతం నీళ్లు లేకపోవడంతో ఆగిపోయాయి. ఇప్పటివరకు చెరువులు కుంటలు పూర్తిగా నీడనే లేదు. కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలకు వాగులు వంకలు పొర్లినా భూగర్భ జలాలు మాత్రం పెరగలేదు. బావుల్లో, బోర్లలో నీళ్లు లేక వ్యవసాయ పనులు ఎక్కడికి అక్కడే ఆగిపోయాయి. పత్తి మొక్కజొన్న లాంటి పంటల్లో లేత వయసులో ఉన్న మొక్కలు విపరీతంగా కొడుతున్న ఎండలకు తట్టుకోలేక ఎదుగుదల పూర్తిగా ఆగిపోయి మాడిపోతున్నాయి. చంటి పిల్లల లాగా భావించే మొక్కలు నీటి చుక్క లేక అల్లాడుతుంటే ఎలా కాపాడుకోవాలో అర్థం కాక రైతన్న తల బాదుకుంటున్నాడు. నీళ్లు పారిద్దామంటే ఎండిపోయిన బోర్లు,బావులు అచ్చిరాని కరెంటుతో ఎక్కిరిస్తున్నాయి. తలాపున సముద్రం ఉన్నా చేప దూపకు ఏడ్చినట్టు పక్కనే కాలేశ్వరం ప్రాజెక్టు కలకలలాడుతున్నా కూడా నాయకుల అసమర్థత కారణంగా ఎత్తిపోతల పథకాలను ఎండబెట్టడంతో నీళ్లు రాక కాలువల్లో విద్యార్థులు క్రికెట్ ఆడుతుంటే... నిస్సహాయ స్థితిలో రైతన్న కంట తడి పెట్టాల్సిన పరిస్థితులు దాపరించాయి. రుణమాఫీ కాకపోవడం, రైతుబంధు రాకపోవడం, కనీసం ఇవ్వాల్సిన 500 బోనస్ కూడా చెల్లించకుండా చిలుక పలుకులతోనే కాలం గడపడం పాలకులవంతైతే... నింగి నుంచి చుక్క నీటిని కూడా రాల్చక వానదేవుడు కూడా పగబట్టడంతో అన్నదాతలు హరిగోశపడుతున్నారు. ఆకాశం వైపు దిక్కు లేక దీనంగా చూస్తున్నారు. వాన రాకడ పానం పోకడ మన చేతుల్లో లేదు గనుక వాన దేవున్ని నిందించడం కంటే పాలకులను ప్రశ్నించడమే మార్గం అంటున్నారు. ఇప్పటికైనా వివిధ మ్యారేజీల్లో ఉన్న బాహుబలి మోటార్లను తక్షణమే ప్రారంభించి శ్రీరామ్ సాగర్ ఆయకట్టు చివరి మండలాలైన కాల్వ శ్రీరాంపూర్, ఓదెల రైతాంగానికి సాగునీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**ధర్మపురి, ఆగస్టు 6, (ది క్రైమ్ న్యూస్):** వ్యవసాయ మార్కెట్ కమిటీ ధర్మపురి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆచార్య శ్రీ ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, 1962 నుండి ఆందోళనలకు నాయకత్వం వహించి 1969 ఆందోళన తర్వాత ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెంది 1952 నుండి తెలంగాణ రాష్ట్ర హెూదా కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో వారు చేసిన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ నేతగా రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి నీళ్లు -నిధులు -నీయామకాలలో నష్టపోయిందంటూ తన గొంతుకను రాష్ట్ర ప్రజల గొంతుగా వినిపించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆ జన్మ బ్రహ్మ చారి గా జీవించారని ప్రొఫెసర్ జయశంకర్ సేవలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు తోట్ల రాజయ్య, యమ్. డి రఫీయొద్దీన్, కాశెట్టి రాజేష్, గునిశెట్టి అంజయ్య, దైత శ్రీనివాస్, మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహరాశి ప్రసాద్, దేవస్థాన ఆలయ ధర్మకర్త పోచమల్లు, ప్రజా ప్రతినిధులు మరియు హమాలీలు, మార్కెట్ కమిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖని పరుశురాం నగర్‌లో వీధి దీపాలకు మరమ్మత్తులు

- ఫిర్యాదు చేసిన వెంటనే తక్షణం స్పందించిన ఏఈ రాంజి మరియు విద్యుత్ సిబ్బందికి ధన్యవాదాలు: మద్దెల దినేష్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నగర పాలక సంస్థలోని 33వ డివిజన్ పరుశురాంనగర్ మెయిన్ రోడ్డు నుండి 5వ ఇంక్లైన్ వరకు సుమారు 21 వీధి దీపాలు గతంలో మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందిని అందులో భాగంగా ఒక ఎనిమిది విధి దీపాలు కార్బన్ రావడం, మరియు లైట్లు చెడిపోవడం, కనెక్షన్లు తోలిగిపోవడంతో, లైట్లు వెలగకపోగా ప్రధాన రహదారి మొత్తం చీకటి మయం కావడంతో స్థానిక ఇండ్ల ప్రజలు మద్దెల దినేష్ దృష్టికి తీసుకరావడంతో వెంటనే స్పందించి రామగుండం మున్సిపల్ విద్యుత్ అధికారి ఏఈ రాం జి దృష్టికి తీసుకుపోవడంతో వారు వెను వెంటనే స్పందించి సిబ్బందితో వచ్చి వీధి దీపాల మరమ్మత్తులు చేశారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. విద్యుత్ దీపాల మరమ్మత్తుల ద్వారా పట్టణంలోని వీధులు మరింత ప్రకాశవంతంగా మారాయని, రాత్రి వేళల్లో ప్రజల భద్రతకు భరోసా ఏర్పడిందన్నారు. అదే విధంగా రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ స్పందించి వెంటనే పరుశురాం నగర్ నుండి 5వ ఇంక్లైన్ చౌరస్త వరకున్నా 21 వీధి దీపాలకు ఎల్ ఇ డి ట్రిప్స్ ఏర్పాటు చేయాలని దినేష్ డిమాండ్ చేసారు. స్థానిక ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం చేయబడు తున్నాయని దినేష్ తెలిపారు.

## ఆర్జీ-1 ఏరియాలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఆర్జీ-1 ఏరియాలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను జీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.జి.1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. జిఎం మాట్లాడుతూ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు, తెలంగాణాకు సంబందించిన నీరు, నిధులు, నియమాకాలు మనవి మనమే సాదించుకోవాలని అహర్నిషలు పోరాటం చేసిన మహానుభావుడని తెలిపారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. వివిధ దశలలో కొనసాగిన తెలంగాణ ఉద్యమములో మొదటి నుండి తెలంగాణ సాదనలో అహర్నిశలు కృషి చేసిన ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమములో ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఎఐటియుసి జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, సీనియర్ పిఒ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు




**తిమ్మాపూర్, ఆగస్టు 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిసీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తెలుగు, ఆంగ్ల మాధ్యమ విద్యార్థులతో బుధవారం ముందస్తు రాఖి పండుగ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు విద్యార్థినిలు రాఖిలు కట్టి నృత్యాలతో చిందులు వేస్తూ ఆనందంలో మునిగిపోగా చదువుతో పాటు సంప్రదాయాలు కూడా విద్యార్థి దశ నుండే తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు జి.జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, భూలక్ష్మి, శిక్షణ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ...

## ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్

**• రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**




**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిర్వహించారు. జయశంకర్ సార్ కు ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాలు అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని తెలంగాణ ఉద్యమ నాయకునికి ఎన్నుకొని ఉద్యమ కార్యాచరణ రూపొందించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేశారన్నారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు సాధించే దిశగా ప్రో? జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించే దిశగా కేసీఆర్ ముందుకు సాగారని తెలిపారు. జయశంకర్ సార్ కలలుగన్న బంగారు తెలంగాణ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి కోటి ఎకరాలకు సాగు నీరు అందించే ప్రయత్నం చేశారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నీరుగారుస్తూ కన్నెపల్లి పంపు హౌజ్ నుండి నీటిని ఎత్తిపోసి అవకాశం ఉన్నా నీటిని ఎత్తిపోయకుండా రైతుల పొలాలను ఎండబెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవు ఐలయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, బోడ్డు రవీందర్ కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, జనగామ కవిత సరోజినీ పర్లపల్లి రవి, జెవి రాజు, చల్లా రవీందర్ రెడ్డి, పిల్లి రమేష్ నీరటి శ్రీనివాస్ కనకలక్ష్మి, సుజాత, కిరణ్ జీ, బుర్ర వెంకటేష్, రామరాజు, హరికృష్ణ, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, చింటూ గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్లో పరిశీలించిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త





**శామీర్ పేట, ఆగస్ట్-06 (ది క్రైమ్ న్యూస్):** మేడ్చల్ మండలంలో ఎస్సీ బాలికల హాస్టల్లో పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త. బుధవారం మేడ్చల్ లో పర్యటించి బాలికల వసతి గృహాన్ని జెడ్పి సీఈవో కాంతమ్మ ,ఎస్సీ అభివృద్ధి అధికారి జి వినోద్ కుమార్ తో కలిసి ఆమె పరిశీలించారు. బాలికల హాస్టల్ విద్యార్థులు ఉండుటకు అనుకూలంగా లేనందున భవనం యొక్క స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు, గర్ల్స్ హాస్టల్లో వంటగదితో పాటు అన్ని గదులను, పరిసర ప్రాంతాలు కలియతిరి ఆమె పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న బాలికల హాస్టల్ ను మార్చుటకు గాను అనువుగా ఉన్న జిల్లా పరిషత్ భవనం, ఎంపీడీవో భవనాల లో ఉన్న వసతులు, సదుపాయాలను ఆమె పరిశీలించారు, ఈ రెండు భవనాల్లో అన్ని మౌలిక వసతులు కలిగియున్న ఏదైనా ఒక భవనంలోకి వసతి గృహాన్ని మార్చుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహాయ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తులసి, ఎంపీడీవో, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తులు తీయాలి

## - గనుల రక్షణ డైరెక్టర్ నాగేశ్వరరావు








**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక సింగరేణి ఆఫీసర్స్ క్లబ్ లో బుధవారం సింగరేణి రామగుండం రెండవ ఏరియా 20వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం జరిగింది. సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న ముఖ్యులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, పాలు గని ప్రమాదాలలో మరణించిన ఉద్యోగులకు మౌనం పాటించారు. తదానంతరం అధికారులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏరియా సేఫ్టీ అధికారి ఎస్.సంతోష్ కుమార్ గత 19వ రక్షణ సమావేశ మినిట్స్ పై, ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యలు, ప్రమాదాల నియంత్రణకై చేపడుతున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తదనతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణ ఏర్పాట్లు వాటి అమలుపై చర్చించారు. ఇక సమావేశంలో ఎన్. నాగేశ్వరరావు డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) హైదరాబాద్ రీజియన్ నెం.2 (ఎస్.సి.జెడ్), రాజ్ కుమార్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, (ఎలక్ట్రికల్) హైదరాబాద్ రీజియన్ నెం.2 (ఎస్.సి.జెడ్), ఏఐటియుసి ఏరియా కార్యదర్శి జిగురు రవీందర్, చింతల శ్రీనివాస్ జీఎం (సేఫ్టీ), రాజీవ్ ఓంప్రకాష్ వర్మ డిడిఎంఎస్ (ఎలక్ట్రికల్), కనకం ప్రేమ్ కుమార్ డిడిఎంఎస్ (మైనింగ్), కమల్ చౌదరి డిడిఎంఎస్ (ఎలక్ట్రికల్), బి.వెంకటయ్య జనరల్ మేనేజర్ ఏరియా.2, ఎస్.మధుసూధన్ జీఎం (సేఫ్టీ) ఆర్జి రీజియన్, కె. శ్రీనివాస్ రెడ్డి, జీఎం రెస్క్యూ, పి.నర్సింహులు సిఎంఓఏఐ ప్రధాన కార్యదర్శి, యూనియన్ ప్రతినిధులు, ఏరియాలో గుత్తేదారు పనులు నిర్వహిస్తున్న కంపనీల ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు, ప్రాజెక్టు అధికారులు, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, వర్క్ మెన్ ఇన్స్ పెక్టర్స్, ఏరియా స్ట్రక్షర్ కమిటీ సభ్యులు, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, గనుల పనితీరు, రక్షణపై తీసుకుంటున్న ఏర్పాట్లు, జాగ్రత్తల పై వివరించారు. ఇక జియం కమిటి సభ్యులు రక్షణ విషయంలో ఏమి చేయలో సూచించారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) నాగేశ్వరరావు, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) రాజ్ కుమార్ లు మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, రక్షణతో కూడిన ఉత్పతి చేయాలని, అందుకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇక సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ, భూగర్భ గనుల్లో వివిధ విభాగాలపై సీనియర్ ఉద్యోగులు కొత్త ఉద్యోగులకు మెళకువలు నేర్పించాలని సూచించారు. సింగరేణిలో జీరో ప్రమాదాలే లక్ష్యంగా ప్రతిఒక్కరు పని చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమములో ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, ఓసిపి-3 (పాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, డిజిఎం పర్సనెల్ %డ% అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, ఓసిపి.3 ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, మేనేజర్లు భారత్ కుమార్, రవికిరణ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డిప్యూటి పర్సనల్ మేనేజర్లు వేణు గోపాల్, వంశీధర్, సంక్షేమాధికారులు సాయికృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి మహోత్సవ ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ



**మానకొండూర్, ఆగస్టు 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలోని రంగనాయకుల గుట్టపై ఈనెల16న నిర్వహించే శ్రీకృష్ణాష్టమి మహోత్సవానికి సంభందించిన ఆహ్వాన పోస్టర్ ను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు.ఆలయ అభివృద్ధి కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షుడు జిల్లెల యాదగిరి మాట్లాడుతూ.... రంగనాయకుల గుట్టపై శ్రీ శివపంచాయతన ఆలయం, రంగనాయక స్వామి ఆలయాలు కాకతీయుల కాలానికి చెందిన అతి పురాతన దేవాలయాలు కాగా పూజా నిర్వాహణలో గతంలో కొంతకాలం మరుగున పడినా గ్రామానికి చెందిన బోల్ల పరమేశ్వరయ్య పూజలతో వెలుగులోకి వచ్చాయన్నారు.గత కొన్ని సంవత్సరాల క్రితం శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో శివాలయం ప్రక్కన ఆంజనేయ ఆలయం నిర్మించగా 2024 డిసెంబర్ 28న తన ఆధ్వర్యంలో శివపంచాయతన ఆలయ పునర్నిర్మాణ పనులు మొదలై ఫిబ్రవరిలో విగ్రహాల పునఃప్రతిష్ఠాపనా మహోత్సవాన్ని ఆలయ కమిటీ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడాలేని విధంగా గుట్టపై శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించామని ఈనెల16న కృష్ణాష్టమి సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ మహాపూజా, ఊరేగింపు, ఉట్టికొట్టే ఉత్సవాలతో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపి చెంజర్ల వాసులే కాక చుట్టు పక్కల గ్రామాల వాళ్ళు కూడా వేడుకల్లో పాల్గొని శ్రీకృష్ణుని కృపకు పాత్రులై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నట్లు జిల్లెల యాదగిరి తెలిపారు.కార్యక్రమంలో శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ అధ్యక్షులు సాయిరి దేవయ్య,యాదవ సంఘం అధ్యక్షులు గడ్డి గణేష్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లి పాలు శ్రేష్టకరం



**ముత్తారం.ఆగష్టు.06.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో అంగన్వాడీలు రమాదేవి,తిరుమల ఆధ్వర్యంలో బుధవారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని,తల్లి పాలతో బిడ్డకు అన్ని పోషకాలు అందుతాయని అన్నారు.తల్లి బిడ్డకు పాలివ్వడం వల్ల గర్భాశయ,రొమ్ము క్యాన్సర్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయని తెలిపారు.తల్లిపాల వల్ల పుట్టిన శిశువుకు సరైన పోషణ అంది రోగ నిరోధక శక్తి పెరిగి అలర్జీ ప్రమాదాలు తగ్గుతాయని,తల్లి పాలు శిశువుకు సులువుగా జీర్ణమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి భద్రునాయక్,ఎంఎల్హెచ్పి లావణ్య,ఆయాలు, చిన్నారులు,తల్లులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసులో యువకునికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామానికి చెందిన కన్నం సాగర్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను బలాత్కారం చేయబోయిన ఘటనలో పోక్సో కేసు నమోదు కాగా నేరం రోజు కావడంతో యువకునికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 11000 రూపాయల జరిమానా విధించారు. 2019 వ సంవత్సరంలో కన్నాల గ్రామానికి చెందిన మైనర్ బాలిక పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో నిన్ను ప్రేమిస్తున్నాను అంటూ మైనర్ బాలిక వెంటపడి వేధిస్తూ ఇదే క్రమంలో బాలిక జ్వరంతో ఇంటి వద్ద ఉండగా ఇంట్లో ఎవరు లేని సమయంలో కన్నం సాగర్ అనే యువకుడు ఇంట్లోకి ప్రవేశించి ఒంటరిగా ఉన్న మైనర్ బాలిక చేయి పట్టుకుని బలత్కరించేందుకు ప్రయత్నించగా బాలిక కేకలు వేయడంతో కన్నం సాగర్ పరారైనట్లు బసంత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఉమాసాగర్ కేసు విచారణ చేపట్టి యువకుడిని అదుపులోకి తీసుకొని జ్యూడిషల్ రిమాండ్ కు పంపించారు. తదుపరి నేర విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలా చేయగా పెద్దపల్లి జిల్లా జడ్జి కోర్టులో కేసు విచారణ జరిగింది. గౌరవ జిల్లా జడ్జీ శ్రీమతి కే సునీత ఇరువురి వాదనలు విని తదనతరం నేరస్తుడు అయిన కన్నం సాగర్ నేరం చేసినట్లు రుజువు కావడంతో అతనికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 11 వేల రూపాయల జరిమానా విధించారు.నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు.పెద్దపల్లి డిసిపి. పి.కరుణాకర్ , ఏసీపీ కృష్ణ యాదవ్ ల పర్యవేక్షణ లో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన పెద్దపల్లి సీఐ కె ప్రవీణ్ కుమార్, ఎస్సై. స్వామి, బసంతనగర్, కోర్ట్ సి డి ఓ వెంకటేశ్వర్లు , సి ఎం ఎస్: పి.కోటేశ్వర రావు లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్. (డి ఐ జి) ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**తిమ్మాపూర్, ఆగస్టు 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో సైబర్ జాగృక్త దివాస్ లో భాగంగా అలుగునూరు అక్షర పాఠశాలలో సైబర్ నేరాలపై స్థానిక పోలీసులు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పెట్టుబడులపై మోసాలు, క్రెడిట్ కార్డ్స్, లోన్ ఆప్స్ తో చరవాణుల ద్వారా జరిగే మోసాలపై జాగ్రత్తగా ఉండాలంటూ సిఐ సదన్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమం ఎల్ఎండీ ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపిల్ విజయ భారతి, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్యుడు కేశ కార్తీక్ దహన ఖర్చులకు ఆర్థిక సాయం..

**- భౌతికకాయాన్ని అన్నం ఫౌండేషన్ కు అప్పగించిన ఆర్యవైశ్య పెద్దలు వనమా విశ్వేశ్వరరావు , నూకల వాసు..**

**- 6వేలు ఆర్థిక సాయం అందించిన వైరా ఆర్య వైశ్య మహాసభ..**





**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, ఆగస్టు 06 (ది క్రైమ్ న్యూస్):** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కేశ కార్తీక్ దహన ఖర్చులకువైరా ఆర్యవైశ్య మహాసభ దాన ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు..కేశ కార్తీక్ మృతి చెందిన వార్త తెలియగానే ఆర్యవైశ్య పెద్దలు వనమావిశ్వేశ్వరరావు నూకల శ్రీనివాసరావును సంప్రదించగా అన్నం ఫౌండేషన్ కు భౌతికకాయాన్ని అప్పగించారు.. వైరా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వైరా ఆర్యవైశ్య మహాసభ . బాధ్యులు కుటుంబ సభ్యులు కేశ కోటేశ్వరికి 5వేలు రూపాయలు, అదే విధంగా కొత్తూరు వెంకటరమణ మరో వెయ్యి రూపాయలు మొత్తం 6వేలు నగదును దహన ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు..యండ్రపూడి శివ శంకర్,తెల్లకుల్లా సందీప్,ఇమ్మడిశెట్టి కృష్ణారావు,లక్ష్మయ్య,, కొత్తూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజి



## యువతలో కొత్త పిచ్చి.. ఆ సెలబ్రిటీల వల్లే!

బాలీవుడ్ సినీ తారలు భారతదేశంలో ఫ్యాషన్, హెయిర్‌స్టైల్స్.. ఇలా ప్రతీ దాంట్లోనూ ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తున్నారు . ముఖ్యంగా హెయిర్ కలర్ ట్రెండ్స్‌లో ఈ ప్రభావం కనిపిస్తుంది. సినీ తారలు తరచుగా రకరకాల కొత్త హెయిర్ కలర్స్‌తో ప్రయోగాలు చేస్తుంటారు. దీన్ని చూసి తమ అభిమాన తారలను అనుకరించాలనుకునే అభిమానుల మధ్య ఈ ట్రెండ్ మరింత పాపులర్ అవుతుంది. సెలబ్రిటీల ప్రభావం దీపికా పదుకొణె, ప్రియాంక చోప్రా లాంటి నటీమణులు రకరకాల హెయిర్ కలర్స్‌లో కనిపించి ప్రజల్లో ఆసక్తిని పెంచారు. వారి ఈ ఎంపికలు దేశవ్యాప్తంగా సెలూన్లలో అలాంటి కలర్స్‌కు డిమాండ్ పెరిగేలా చేశాయి. ఈ పరిణామం అందాన్ని నిర్వచించడంలో, దాని ప్రమాణాలను నిర్దేశించడంలో బాలీవుడ్ పాత్ర ఎంత కీలకమో చూపిస్తుంది. ముఖ్యంగా యువత వీరి హెయిర్ కలర్ ట్రెండ్ కు అలవాటై ప్రజాదరణ పొందిన షేడ్స్ బాలీవుడ్ స్ఫూర్తితో పాపులర్ అయిన కొన్ని హెయిర్ కలర్స్‌లో కారమెల్ బ్రౌన్, బర్గండీ, హనీ బ్లాండ్ వంటివి ఉన్నాయి. ఈ కలర్స్ చాలా వెర్సటైల్‌గా ఉండటం వల్ల, వివిధ రకాల స్కిన్ టోన్లకు బాగా సరిపోవడం వల్ల తారలు తరచుగా వీటిని ఎంచుకుంటారు. దీనితో, తమ లుక్‌ను మార్చుకోవాలనుకునే చాలామందికి ఇవి ఫస్ట్ ఛాయిస్‌గా మారాయి. బాలీవుడ్ సెలబ్రిటీ హెయిర్ కలర్స్ తో సెలూన్లపై ప్రభావం బాలీవుడ్ ప్రభావం సెలూన్లపైనా పడుతుంది. చాలామంది నుండి సెలబ్రిటీలు వాడే హెయిర్ కలర్స్ కావాలంటూ అభ్యర్థనలు పెరుగుతున్నాయని స్టైలిస్ట్‌లు చెప్తున్నారు. ఈ ట్రెండ్ వల్ల వ్యాపారం మాత్రమే పెరగడం లేదు, స్క్రీన్‌పై కనిపించే సరికొత్త లుక్‌లను తిరిగి సృష్టించడానికి నిపుణులు ప్రయత్నించడంతో కొత్త ఆవిష్కరణలకు కూడా ప్రోత్సాహం లభిస్తోంది. %యాశ్రీంశీ =ఘు౧% ఈసీజీ చూసి గుండె ఆరోగ్యంగా ఉందని నమ్ముతున్నారా? అలెర్ట్! హెయిర్ కలరింగ్ లో సోషల్ మీడియా పాత్ర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు హెయిర్ కలర్ ట్రెండ్స్‌పై బాలీవుడ్ ప్రభావాన్ని మరింత పెంచుతున్నాయి. అభిమానులు తమ అభిమాన తారల హెయిర్‌స్టైల్స్ ఫోటోలను షేర్ చేసుకుంటూ, ఈ ట్రెండ్స్‌ను మరింత విస్తరిస్తున్నారు. ఈ డిజిటల్ ప్రచారం వల్ల కొత్త స్టైల్స్, కలర్లను వివిధ వర్గాల ప్రజలు త్వరగా ఎంచుకుంటున్నారు. అయితే మంచిగా నేచురల కలర్ తో ఉన్న జుట్టును ఈ రంగులతో అనవసరం గా పాడు చేసుకుంటున్నారని పలువురు ఈ పోకడ చూసి భావిస్తున్నారు.

# వీటితో కిడ్నీలు క్లీన్‌గా, ఆరోగ్యంగా



మన శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్యమైన అవయవాలు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. కొన్ని ఆహారాలు కిడ్నీల పనితీరును మెరుగుపరచడానికి, టాక్సిన్స్ తొలగించడానికి అవసరమవుతాయి. కొన్ని రకాల పానీయాలు కూడా మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడానికి దోహదం చేస్తాయి. మరి మూత్రపిండాల ఆరోగ్యం కోసం దోహదం చేసే డిటాక్స్ ఫుడ్స్ మరియు డ్రింక్స్ గురించి ప్రస్తుతం తెలుసుకుందాం. కిడ్నీల ఆరోగ్యానికి కీరా దోస ఆరోగ్యాన్ని కాపాడడంలో కీరదోస బాగా పనిచేస్తుంది. కీరదోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల అది మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తూ వాటిని శు భ్రపరుస్తుంది. కీర దోసకాయలో ఉండే పోషకాలు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నిరోధించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. క్రమం తప్పకుండా కీర దోసకాయ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగుపడుతుంది. కిడ్నీల ఆరోగ్యానికి సిట్రస్ పండ్లు సిట్రస్ పండ్లు కూడా కిడ్నీల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. నిమ్మ, నారింజ వంటి సిట్రస్ పండ్లు శరీరానికి హైడ్రేషన్ ను అందిస్తాయి. శరీరంలో నుండి విష పదార్థాలను బయటకు పంపడానికి దోహదం చేస్తాయి. ఇవి మూత్రపిండాలలో రాళ్లు రాకుండా చేస్తాయి. నిత్యం ఈ పండ్లను తీసుకోవడం వల్ల మూత్రంలో సిట్రిక్ స్థాయిలను మెరుగుపరిచి, కిడ్నీల సామర్థ్యం పెరుగుతుంది. వీటితో కిడ్నీల ఆరోగ్యం సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపలు కూడా కిడ్నీల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి కిడ్నీల పనితీరును మెరుగుపరిచి ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. వీటిలో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మన శరీరంలో కొవ్వు స్థాయిలను తగ్గించి రక్తపోటును నియంత్రిస్తాయి. ఫలితంగా సహజంగానే మూత్రపిండాలకు ఇవి రక్షణ కవచంలా నిలుస్తాయి. ఇవి తాగితే కిడ్నీలలో టాక్సిన్స్ బయటకు ఇక కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే కిడ్నీలలో విషపదార్థాలు తొలగిపోవాలంటే తగినంత నీటిని తీసుకోవడం ఎంతో అవసరం. ప్రతిరోజు నీటిని తగినంత తీసుకోవడం వల్ల మూత్రపిండాలు శుభ్రపడతాయి. ఇవి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తాయి. కిడ్నీలలో రాళ్లు ఏర్పడకుండా నిరోధించడంలో నీళ్లు కీలక భూమిక పోషిస్తాయి. కనక కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు కచ్చితంగా ఈ ఆహారాలు, పానీయాలను తీసుకుంటే మంచిది

### తులసి ఆకుల నీళ్లను తాగండి

# ఈ సమస్యలకు సూపర్ మెడిసిన్..!!



తులసికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఇమ్యూనిటీ పవర్‌ను పెంచేందుకు గాను తులసి ఆకులు ఎంతగానో పనిచేస్తాయి. ఆయుర్వేదంలో తులసి ఆకుల తో ప్రయోజనాలను వివరించారు. తులసి ఆకులతో తయారు చేసే నీళ్లను తాగడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తులసి ఆకుల నీరు తీసుకోవటం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గటం తో పాటుగా శ్వాస కోస వ్యాధులు తగ్గిచుకోవచ్చు. మధుమేహ వ్యాధి గ్రస్తులకు తులసి ఆకుల నీరు ఎంతో ప్రయోజనకరమని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తులసి ఆకులతో ఎన్నో ఆరోగ్య పరమైన లాభాలు ఉన్నాయి. ఒకపాత్రలో కొన్ని నీళ్లను తీసుకుని అందులో కొన్ని తులసి ఆకులను వేసి మరిగించాలి. నీరు బాగా మరిగిన తరువాత వడకట్టి అందులో కొద్దిగా తేనె కలిపి తాగాలి. ఇలా తులసి ఆకుల నీళ్లను రోజుకు 2 సార్లు తాగితే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. తులసి ఆకుల్లో అడాప్టోజెనిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో నీళ్లను తయారు చేసి తాగితే ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. డిప్రెషన్, ఆందోళన ఉన్నవారు రోజూ ఈ నీళ్లను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. తులసి ఆకులు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతగానో సహాయం చేస్తాయి. తల్లుల ఖాతాల్లో నేరుగా రూ 1,800 జమ - అర్హతలు, ఉత్తర్వులు..!! తులసి ఆకులతో నీళ్లను తయారు చేసి తాగితే పలు జీర్ణాశయ ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే కడుపు ఉబ్బరం, అజీర్తి, గుండెల్లో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఏర్పడిన అసౌకర్యం తొలగిపోతుంది. ఈ ఆకుల నీళ్లను తాగుతుంటే శ్వాస నాళాల్లో, గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. తులసి ఆకుల్లో షుగర్ లెవల్స్‌ను తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి. ఈ ఆకుల్లో అనేక రకాల ఫైటో కెమికల్స్ ఉంటాయి. ఇవి ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచేలా చేయడం తోపాటు ఇన్సులిన్‌ను శరీరం సరిగ్గా ఉపయోగించుకునేలా చేస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. తులసి ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది.

# మార్కెట్

## కష్టాల్లో పౌల్ట్రీ పరిశ్రమ.. సమస్యల్లో పెంపకందారులు

### ఐకార్, డీపీఆర్ అధ్యయనంలో వెల్లడి

హైదరాబాద్ : రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగంగా ఉంటూ ఉపాధి, ఆదాయాలపరంగా పెద్దదైన కోళ్ల పెంపకం పరిశ్రమ.. పెను సమస్యలను ఎదురొంటోందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్), పౌల్ట్రీ పరిశోధన డైరెక్టరేట్ (డీపీఆర్) అధ్యయనంలో వెల్లడైంది. వ్యాధి నిర్ధారణ కేంద్రాలకు, వైద్య సిబ్బంది కొరత ఉందని, టీకాలు తగినన్ని అందుబాటులో లేవని గుర్తించింది. గుడ్లు, చికెన్ ధరలలో అస్థిరత్వం ఈ రంగం ఎదుగుదలకు ప్రతిబంధకంగా మారినట్టు డీపీఆర్ తాజా నివేదికను విడుదల చేసింది.

5 లక్షలమందికి ఉపాధి..

దేశీయంగా కోళ్లు, గుడ్ల ఉత్పత్తి, మాంసం లభ్యతలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని డీపీఆర్ వెల్లడించింది. ఈ క్రమంలోనే ఇక్కడ 5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని పేర్కొంది. దేశంలోని కోళ్లలో రాష్ట్రంలోనే 9.39 శాతం ఉన్నాయి. రోజుకు 1,397.2 టన్నుల చికెన్ ఉత్పత్తి అవుతుండగా.. సగటున 5.04 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నట్టు తేలింది. అయితే వాణిజ్య కోళ్ల పెంపకం ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ విధానాలతో కొనసాగుతుండగా.. నాటుకోళ్ల పెంపకం అసంఘటితంగా ఉన్నట్టు వెల్లడించింది. నిర్వహణలోనూ సంరక్షణ, మారెటింగ్ సమస్యలు ఎదురవుతున్నట్టు అధ్యయనం గుర్తించింది. రాష్ట్రంలో దాణా, పోషక విలువల పరిశీలన, పోషకాహార లోపాన్ని గుర్తించడానికి అవసరమైన ప్రయోగశాలలు సైతం అందుబాటులో లేవన్నది.



# 100 శాతం టారిఫ్‌లపై మాట మార్చిన ట్రంప్..



అలాంటి శాతాలేవీ తాను చెప్పలేదని వ్యాఖ్య రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా టారిఫ్‌ల బాంబు పేలుస్తున్నారు. భారత్ సహా ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. ఇందులో భాగంగానే రష్యాతో వ్యాపారం చేస్తున్న దేశాలపై భారీగా సుంకాలు విధిస్తానని హెచ్చరించిన విషయం తెలిసిందే. మాస్కోతో చమురు వాణిజ్యం చేస్తే భారత్ సహా ఆయా దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తానంటూ గత కొంతకాలంగా తీవ్రంగా హెచ్చరిస్తూ వస్తున్నారు. అయితే, దీనిపై ట్రంప్ తాజాగా మాట మార్చారు. అదనపు టారిఫ్‌లపై అలాంటి శాతాలేవీ తాను చెప్పలేదని వెల్లడించారు. వైట్‌హౌస్‌లో మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ.. అదనపు టారిఫ్‌లపై తానెప్పుడు శాతాల గురించి చెప్పలేదన్నారు. దానిపై కసరత్తు చేస్తున్నామని, ఏం జరుగుతుందో చూడాలని వ్యాఖ్యానించారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. బుధవారం రష్యాతో సమావేశం ఉందని.. అందులో ఏం జరుగుతుందో చూడాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ట్రంప్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

24 గంటల్లో అదనపు సుంకాలు.. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన అక్కసును వెళ్లగక్కారు. 24 గంటల్లోగా భారత్‌పై అదనపు సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ మంగళవారం హెచ్చరించారు. భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదు. ఎందుకంటే వారు (భారత్) మాతో వ్యాపారం చేస్తున్నారే కాని మేము వారితో వ్యాపారం చేయడం లేదు. అందుకే 25 శాతం సుంకాలు విధించాలని నిర్ణయించాం. అయితే రానున్న 24 గంటల్లోగా దీన్ని గణనీయంగా పెంచదలచుకున్నాను. ఎందుకంటే వారు రష్యన్ చమురు కొంటున్నారు. యుద్ధానికి ఆజ్యం పోస్తున్నారు అని మంగళవారం సీఎన్‌బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ వ్యాఖ్యానించారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 166 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్..!

దేశీయ స్టాక్ మార్కెట్‌లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాలకు అనుగుణంగా కీలక వడ్డీ రేట్లను యథావిధిగా కొనసాగించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 5.5 శాతం వద్దే ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ ప్రస్తుతం ఉన్న 5.5 శాతం రెపోరేటు కొనసాగుతుందని ప్రకటించారు. ఇదిలా ఉండగా.. దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం 80,694.98 ఫ్లాట్‌గా మొదలైంది. ఇంట్రాడేలో 80,834.43 పాయింట్ల గరిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,448.82 పాయింట్లకు పడిపోయింది. చివరకు 166.26 పతనమై.. 80,543.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 75.35 పాయింట్లు తగ్గి 24,574.20 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం తగ్గాయి. నిఫ్టీలో విప్రో, సన్ ఫార్మా, జియో ఫైనాన్షియల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టెక్ మహీంద్రా అత్యధికంగా నష్టపోగా.. ఏషియన్ పేయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ట్రెంట్, అదానీ పోర్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ (0.6 శాతం) మినహా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మీడియా, రియాల్టీ, ఫార్మా, ఎఫ్ఎంసీజీ ఒకటి నుంచి 2శాతం తగ్గాయి. ఇతర రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి.

# మద్యంతోనే పథకాలు గట్టెక్కాలి

## కొత్త మద్యం విధానంతో అధిక ఆదాయంపై దృష్టి



అమరావతి : సూపర్ సిక్స్ అమలు కావాలంటే మద్యం బాగా అమ్మాలి. మద్యంతో ఆదాయం పెరగాలి. ఆదాయ వనరులు పెంచుకోవాలి. జగన్ ఏకంగా నకిలీ మద్యంతో ఆదాయాన్ని పెంచుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎపి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీకి పచ్చజెండా ఊపింది. జగన్ హయాంలో బార్‌లలో ధరలను బార్లా తెరిచేశారు. అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారం ధరలు పెంచుకోవచ్చని జీవో ఇవ్వడంతో అడ్డూ అదుపూ లేకుండా మందుబాబుల జేబులను గుల్ల చేశారు. వైసీపీ ప్రభుత్వం ఒకవైపు మ ద్యం ధరలను నూరుశాతం పెంచగా, బార్‌లలో దానిపై మరింత అదనంగా లాగేశారు. క్వార్ట రుకు రూ.50-రూ.70, బీర్‌కి ఏకంగా రూ.100- రూ.120 తీసుకుంటూ దోపిడీ చేశారు. ఐదేళ్లూ ఈ దందా సాగింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ దోపిడీకి కొత్త మద్యం పాలసీతో అడ్డుకట్ట వేసింది. బార్‌లలో కూడా దుకాణాల్లో ధరలనే అమలుచేయాలని నిర్ణయానికి వచ్చింది. దుకా ణాల కంటే 10 శాతం ఎక్కువ ధర చెల్లించి బా ర్‌లు ప్రభుత్వ మద్యం డిపోల నుంచి కొనుగోలు చేస్తాయి.బార్‌లలో కూడా దుకాణాల ధరే నిర్ధా రిస్తే ఆ శాతాన్ని ప్రభుత్వం నష్టపోవాల్సి ఉంటుంది. దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు ఉంటుందని చెబుతున్నారు.మద్యం బార్ల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీకి రూపకల్పన చేసింది. గత వైసీపీ ప్రభుత్వంలో 2022-25 మధ్య అమలైన మద్యం బార్‌ల పాలసీ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం బార్‌ల పాలసీ అమలుకు గ్రీన్‌సిగ్నల్ పడింది. ముందస్తుగా ఈ పాలసీ అమలుకు రాష్ట్రంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి ఆ ఉపసంఘం ఇచ్చిన అధ్యయన నివేదిక ఆధారంగా కొత్త బార్ల పాలసీ అమలుకు శ్రీకారం చుట్టనుంది.ఈ పాలసీలో భాగంగా గీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయించనున్నారు. కొత్త బార్ పాలసీపై అబ్కారీ శాఖ దాదాపుగా కసరత్తు పూర్తి చేసింది. త్వరలో కొత్త బార్‌లకు నోటిఫికేషన్ వెలువడనుంది. జగన్ హయాంలో ఇచ్చిన బార్‌ల లైసెన్స్‌లకు ఈ నెలాఖరుతో కాల పరిమితి ముగుస్తుంది. దీంతో ఈనెల 15వ తేదీలోగా కొత్త బార్‌లకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నాయి. మద్యం దుకాణాల కేటాయింపులో గీతకార్మికులకు ప్రభుత్వం 10 శాతం షాపులు కేటాయించింది. వీరికి లైసెన్స్ ఫీజు సైతం భారీగా తగ్గించింది. త్వరలో బార్ల లైసెన్సుల్లోను పది శాతం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది.దీంతో ఆదాయం ఆశాజన కం గా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్ రూమ్‌లు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడ నట్టు వదిలేస్తున్నా.. ఆదాయం మెరుగుపడడం లేదు.బార్‌ల లైసె న్స్‌ల మాదిరిగానే పర్మిట్ రూంలకు ఈ సెప్టెంబరు నుంచి అనుమతులిచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. జిల్లాల్లో2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5 లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ.5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. మద్యం షాపుల తరహాలోనే బార్లకు లాటరీ తీయాలని ప్రభుత్వం యోచిస్తోంది. జగన్ హయాంలో వేలం విధానంలో రెండేళ్ల పరిమితికి జారీ చేసిన లైసెన్స్‌లను గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త బార్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. లైసెన్స్ ఫీజుల నిమిత్తం రెండు ప్రతిపాదనలను ఎ-క్సై-÷-సజ్ శాఖ సిద్ధం చేసింది. నగర పంచాయతీల్లో రూ.35 లక్షలు, మునిసిపాలిటీ-ల్లో రూ.40 లక్షలు, నగరపాలక సంస్థల పరిధిలో రూ.45 లక్షలు మొదలు ప్రతిపాదన కాగా.. వరుసగా రూ.55 లక్షలు, రూ.65 లక్షలు, రూ.75 లక్షలు రెండో ప్రతిపాదనగా ప్రభుత్వం ముందుంచింది. అయితే ఖచ్చితంగా ఒక్కొక్క బారుకు నాలుగు దరఖాస్తులు పడాల్సిందేనన్న నిబంధన ఉంది. ప్రభుత్వం మొదటి ప్రతి పాదనకు మొగ్గు చూపుతుండగా ఆదాయం తగ్గుతుండడంతో ఏంచేయాలో ప్రశ్నార్థకంగా మారింది.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీఏ

జగిత్యాల, ఆగస్టు6 : తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీక చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి భద్రునాయక్ ఈనెల 31న రిటైర్‌మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22 వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. డీటీవో వద్ద లభించిన రూ.22 వేలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

# మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్సే : జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, ఆగస్టు6 : వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, కేసీఆరే మళ్లీ సీఎం అవుతారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు. అది కాళేశ్వరం కమీషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్, బీజేపీల ఆరోపణల చిట్టా అని విమర్శించారు. అసలు కమీషన్ రిపోర్ట్ తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతోంది. కాళేశ్వరమే తెలంగాణాకు జీవ ధార. మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు. మోదీ, చంద్రబాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం నీళ్ళ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పోరాటానికి సిద్ధమౌతున్నారు. బనకచర్ల కోసమే కాళేశ్వరాన్ని పండబెడుతున్నారు. కాళేశ్వరం కుట్రలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచారం చేస్తున్నారు.. ఈ బెదిరింపులకు భయపడేది లేదు. స్థానిక ఎన్నికల్లో లబ్ది కోసమే కాంగ్రెస్ చిల్లర ప్రయత్నం చేస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో విషప్రచారం చేసి మరోసారి ప్రజల్ని మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుంది. బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయించుకుని జంతరమంతర్ వద్ద ధర్నా పేరుతో కాంగ్రెస్ పార్టీ వేషాలు వేస్తుంది. అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలమై కప్పిపుచ్చుకునేందుకు నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

హైదరాబాద్ : గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మరోసారి సృష్టి హాస్పిటల్‌కి వెళ్లి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కేసుకు మద్దతుగా కీలక ఆధారాలుగా మారనున్నాయి. అలాగే, ఈ రోజు మరో కొన్ని అరెస్టులు జరగవచ్చని సమాచారం. నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు డాక్టర్ నమ్రత అనుబంధంగా ఉన్న ఇతర హాస్పిటళ్లను, ఆసుపత్రుల్లోని కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును వేరే అకౌంట్లలోకి మళ్లించి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా విచారణ జరుగుతోంది. ఈ కేసు కేంద్రం దృష్టికి వెళ్లే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే.. చిన్నారుల అక్రమ రవాణా వంటి విషయాల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించనున్నాయి.

# పెళ్లైన ఐదునెలలకే నవ వధువు ఆత్మహత్య

న్యూఢిల్లీ, ఆగస్టు6 : కోటి ఆశలతో అత్తింట్లో అడుగుపెట్టిన ఓ మహిళ.. పెళ్లైన ఐదు నెలలకే తనువు చాలించింది. భర్త వేధింపులు తాళలేక బలవన్మరణానికి పాల్పడింది. అయితే, భర్త మాత్రం తన భార్య ఆత్మహత్య చేసుకుందని చెప్తుండగా.. యువతి కుటుంబం మాత్రం కట్నం కోసం తమ బిడ్డను హింసించి హత్య చేశారని ఆరోపిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్నోకు చెందిన అనురాగ్ సింగ్ హాంకాంగ్‌కు చెందిన షిప్ మేనేజ్‌మెంట్ సంస్థలో సెకండ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి మధు (32) అనే మహిళతో ఈ ఏడాది ఫిబ్రవరి 25న వివాహం జరిగింది. అయితే, వివాహం సమయంలో రూ.15 లక్షలు కట్నం డిమాండ్ చేసినట్లు యువతి తల్లిదండ్రులు ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా యువతి ఫ్యామిలీ చూపించింది. పెళ్లి సమయంలో రూ.5 లక్షలు ఇవ్వగలిగినట్లు చెప్పారు. అయితే, పెళ్లైన తర్వాత అనురాగ్ తనకు కట్నం కోసం పదేపదే ఫోన్ చేసి ఒత్తిడి చేశాడని మధు తండ్రి ఫతే బహదూర్ సింగ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెళ్లైన నెలలోపే తొలిసారి తన కూతురు మధుపై అల్లుడు అనురాగ్ దాడి చేశాడని, దీంతో ఆమె పుట్టింటికి తిరిగి వచ్చినట్లు చెప్పారు. అడిగిన కట్నం చెల్లించామని.. దీంతో బిడ్డను తిరిగి తీసుకెళ్లినట్లు వివరించారు. అయితే, తన కూతురిని హింసించడం మాత్రం ఆపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు అనురాగ్ వేరే అమ్మాయితో వివాహేతర సంబంధంలో ఉన్నాడని ఆరోపించారు. ఇటీవలే ఓ హొటల్‌లో తన మాజీ ప్రియురాలితో ఓ రాత్రి గడిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. జులై 31న హొటల్ బుకింగ్‌కు సంబంధించిన వివరాలను కూడా ఫిర్యాదులో పంచుకున్నారు. ఆగస్టు 3 ఆదివారం నాడు అనురాగ్ తనపై దాడి చేసినట్లు మధు తన అక్క ప్రియతో చెప్పినట్లు యువతి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కూతురు గర్భవతి అని, తనను కడుపు తీయించుకోమని ఒత్తిడి చేసినట్లు చెప్పారు. 'ఆగస్టు 4న సాయంత్రం 4:32 గంటలకు అతను ఫోన్ చేసి నా కూతురు ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని చెప్పాడు. అతడే నా కూతురిని చంపాడని నేను అనుకుంటున్నాను' అని మధు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు మధు అక్క ప్రియ మాట్లాడుతూ.. 'నా చెల్లి చాలా లైవ్‌లీ పర్సన్. కానీ అనురాగ్ మాత్రం ఆమె ఎవరితోనూ మాట్లాడటం ఇష్టపడేవాడు కాదు. స్నేహితులతో కూడా మాట్లాడనిచ్చే వాడు కాదు. ఆఖరికి మాతో కూడా మాట్లాడొద్దని చెప్పేవాడు. అతను ఊర్లో లేనప్పుడు మాత్రమే మేము మాట్లాడుకునే వాళ్లం. ఆమె ఫోన్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసేవాడు. ఎటువంటి కారణం లేకుండానే మా చెల్లిని కొట్టేవాడు. తనతో కలిసి డ్రింక్ చేయమని ఒత్తిడి తెచ్చేవాడు. చివరి సారిగా తనతో మాట్లాడినప్పుడు.. అనురాగ్ కొట్టినట్లు చెప్పింది.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

## సమష్టి కృషి, పటిష్ట భాగస్వామ్యంతో స్నేహపూర్వక వాతావరణం

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి




విజయవాడ,ఆగస్ట్6 : బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని.. సమష్టి కృషితో, పటిష్ట భాగస్వామ్యంతో ఎన్‌టీఆర్ జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిద్దుదామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అన్నారు. బుధవారం కానూరులోని రీజనల్ -ట్రైనింగ్ సెంటర్‌లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అధ్యక్షతన ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి సమన్వయ సమావేశం జరిగింది. బాలల సమస్యలు, విద్యాహక్కు చట్టం-2009, బాలల న్యాయ చట్టం-2015, పోక్సో చట్టం-2012, బాలల హక్కుల చట్టం-2005 తదితరాలపై స్త్రీ శిశు సంక్షేమం, పోలీసు, పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్ విద్య తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బి.పద్మావతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ , ప్రైవేటు- పాఠశాలల్లో ప్రహరీ క్లబ్బులు, చిల్డ్రన్స్ కమిటీ-లు, ఈగల్ క్లబ్స్, యాంటీ- ర్యాగింగ్ కమిటీ-లు, శక్తి కమిటీ-లు తదితరాలతో పాటు- ఫిర్యాదుల బాక్సు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. బాలబాలికల హక్కుల పరిరక్షణకు, రక్షణ-సంరక్షణకు సమష్టి కృషి అవసరమన్నారు. అనాథ పిల్లలు, తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని.. వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పేర్కొన్నారు. హాస్టళ్లలో ఉండి చదువుకుంటు-న్న చిన్నారులకు వసతి పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలు నిషేధ, పర్యవేక్షణ కమిటీ-లు తప్పనిసరిగా ఏర్పాటు-చేసి, బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చేందుకు కృషిచేయాలన్నారు. ఎక్కడైనా అనాథ పిల్లలు ఉన్నట్లయితే వెంటనే జిల్లాలోని బాలల సంరక్షణ విభాగానికి తెలియజేయాలని.. పిల్లలకు స్పాన్సర్‌షిప్ కింద నెలకు రూ. 4 వేలు అందుతాయని తెలిపారు. బాలబాలికలకు సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, ఆరోగ్యకార్డుల జారీ తదితరాలపైనా సమావేశంలో చర్చించి.. బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి దిశానిర్దేశర చేశారు. వైద్య ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం , గిరిజన సంక్షేమం, జిల్లా బాలల సంరక్షణ విభాగం, ఫన్ స్టాప్ సెంటర్ తదితర విభాగాల అధికారులతోనూ సమీక్షించి ఆయా శాఖల పరిధిలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకుంటు-న్న చర్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎన్‌టీ-ఆర్ జిల్లా డీఈవో యూవీ సుబ్బారావు, స్త్రీ శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, ఆర్ఐవో బి.ప్రభాకర్, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ- మెంబర్ రవి భార్గవ్, సాంఘిక సంక్షేమ అధికారి బి.రమాదేవి, మైనారిటీ- సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బానీ, డిప్యూటీ-లేబర్ కమిషనర్ ఆశారాణి, సీడీపీవోలు, ఎంఈవోలు, డీసీపీయూ సిబ్బంది, వివిధ యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

## చిక్కుకుపోయిన యాత్రికులు

ఢిల్లీ, ఆగస్టు 6 : హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్-సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మోర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# వేధింపుల కేసులో హెచ్‌డీ రేవణ్ణ పిటిషన్

బెంగుళూరు, ఆగస్టు 6 : జేడీయూ ఎంపీ, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణను లైంగిక వేధింపుల కేసు నుంచి బయటపడేసేందుకు అతడి తండ్రి, జేడీయూ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. తన కుమారుడిపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేయాలంటూ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేశాడు. పని మనిషిని లైంగికంగా వేధించాడనే ఆరోపణలతో హాసన్ జిల్లాలోని హొలెనరసిపుర పోలీస్‌స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణపై కేసు నమోదైంది. దాంతోపాటు అతడిపై మరో మూడు లైంగిక వేధింపుల కేసులు కూడా నమోదయ్యాయి. వాటిలో ఒక కేసులో ఇటీవల ప్రజాప్రతినిధుల కోర్టు ప్రజ్వల్‌ను దోషిగా తేల్చింది. అతడికి జీవితఖైదు కూడా విధించింది. ఈ నేపథ్యంలో హొలెనరసిపుర పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని హెచ్‌డీ రేవణ్ణ హైకోర్టును ఆశ్రయించారు.

## అదుపు తప్పి నదిలో పడిపోయిన కారు.. ముగ్గురు మృతి

ఢిల్లీ, ఆగస్టు 6 : హిమాచల్ ప్రదేశ్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. సిమ్లాలో ఓ కారు అదుపుతప్పి నదిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిర్గావ్ ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తులు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో డ్రైవర్ కారుపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో కారు అదుపుతప్పి పబ్బర్ నదిలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతులను విశాల్ థాకూర్, అభ్య కందియాన్, హిమాన్షుగా గాయపడిన వ్యక్తిని హర్ష్ చౌహాన్‌గా గుర్తించారు. నది నుంచి మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

హైదరాబాద్,ఆగస్టు 6 : తమ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చి, డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులపై పోలీసులు ఉక్కుపాదం మోపడంపై మండిపడ్డారు. మహిళా కార్మికులందరినీ బలవంతంగా పోలీసు వ్యాన్లలో ఎక్కించి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడమే కాకుండా తమను అరెస్టు చేయడంపై మహిళా కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..? ఇదేనా ప్రజా పాలన? అని వారు ప్రశ్నించారు. బడి పిల్లలకు భోజనం పెట్టే వ్యవస్థను కూడా సరిగ్గా నడపలేని ఈ చేతగాని రేవంత్ సర్కార్ తీరుపై కార్మికులు మండిపడ్డారు.

## సమాచారహక్కు బ్రోచర్ విడుదల

విజయవాడ : సమాచార హక్కు 2005 ను పురస్కరించుకొని స్టేట్ లెవెల్ పోటీల బ్రోచర్ ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ శామ్యుల్ జోనాథన్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్య వారు ఏర్పాటు-చేసిన కాలేజీ, ఎన్ ఆర్ సి, జోనల్ మరియు స్టేట్ లెవెల్ వ్యాసరచన, వక్తృత్వ, డిబేట్ మరియు క్విజ్ పోటీ-లను నిర్వహిస్తున్నారు. స్టేట్ లెవల్ పోటీ-లు ఆగస్టు 11, 2025న ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ పోటీ-లకు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ శ్యాముల్ జోనాథన్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని స్టేట్ లెవెల్ పోటీ-లలో విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. ?? ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి, డాక్టర్ కొల్లేటి రమేష్ మెంబర్స్ డాక్టర్ యుగంధర్, డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.




# జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు భారీగా ధరలు

జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. దీంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై తీవ్రమైన ట్రోలింగ్ జరుగుతోంది. “ఒకే సినిమా, ఒకే కంటెంట్, కానీ వేర్వేరు భాషలకు వేర్వేరు ధరలు ఎందుకు?” అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. “ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే” అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు చాలా నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుపుతున్నారు. గతంలో ఒక సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.150 నుండి రూ.200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది.




# సోషల్ మీడియా ట్రోల్స్‌కు స్పందించను : చిరంజీవి

సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌పై తాను స్పందించనని తెలిపాడు అగ్రనటుడు చిరంజీవి. ఫీనిక్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు నటుడు చిరంజీవి, తేజ సజ్జా. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన ఒక జర్నలిస్ట్ వలన వచ్చిందని ఈ విషయంలో అతడికి ఎప్పుడూ రుణపడి ఉంటానని చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంకి వచ్చి బ్లడ్ డోనేట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నా బిడ్డ లాంటి తేజసజ్జాకు కూడా బ్లడ్ డోనేట్ చేసినందుకు ధన్యవాదాలు. రక్తదానం పేరు చెప్పగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ పుణ్యం. ఈ సందర్భంగా ఒక విషయం మీతో పంచుకోవాలి అనుకుంటున్నాను. ఎవరో ఒకరు రాజకీయ నాయకుడు కారణం లేకుండా నన్ను విమర్శించడం మొదలుపెట్టాడు. నేను ఇప్పుడూ రాజకీయల్లో కూడా లేను. అయిన కూడా అప్పడప్పుడు విమర్శలు వస్తునే ఉంటాయి. అయితే ఈ నాయకుడు ఒకరోజు ఎదో ముంపు ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడ ఒక మహిళ అతడిని నిలదీస్తూ.. చిరంజీవిని అలాంటి మాటాలు అనాలని మీకు ఎందుకు అనిపించిందంటూ కడిగి పారేసింది. దీంతో ఆ వీడియో చూసి ఎమోషనల్ అయ్యాను. ఆ తర్వాత ఆమె వివరాలు తెలుసుకోగా.. చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని అందుకే నేనంటే ఆమెకు గౌరవమని తెలిసి నాకు గుండె ఉప్పొగింది. అయితే సోషల్ మీడియాలో వచ్చే విమర్శలపై నేను ఎందుకు స్పందించరంటూ అందరూ నన్ను అడుగుతారు. నేను ఎప్పుడూ స్పందించను. నేను చేసే మంచి పనులు నాపై అభిమానుల ప్రేమే నాకు రక్షణ కవచాలు. విమర్శలపై నేను స్పందించాల్సిన పనిలేదు. నా మంచితనమే మాట్లాడుతుందంటూ చిరంజీవి చెప్పుకోచ్చాడు.



# చీరకట్టు కవిస్తున్న నిత్యశ్రీ

కంచరపాలెం సినిమాలో చూపించిన సంఘటనల్లో ఒక్కటైనా మన జీవితంలోనూ ఎదురై ఉంటుంది. ఇక కంచరపాలెం సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ప్రేక్షకులకు బాగా దగ్గరయింది. అలాగే ఈ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్‌లు గుర్తున్నారా..? చక్కటి నటనతో ఆకట్టుకున్నారు అందరూ. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నది కూడా తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తన క్యూట్ క్యూట్ నటనతో ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకుంది ఆ చిన్నది. పై ఫొటోలకనిపిస్తున్న చిన్నారి పేరు నిత్యా శ్రీ.. కంచెరపాలెం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నిత్యా. ఈ సినిమా తర్వాత పలు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది నిత్యా. మొన్నమధ్య ధనుష్ నటించిన సార్ సినిమాలో కనిపించింది. ఈ చిన్నారి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా..? ఈ అమ్మడు చాలా అందంగా మారింది. హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుంది నిత్యా. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది. పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటిస్తుంది ఈ చిన్నారి. అలాగే క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇటీవలే ఓ సినిమాలో హీరోయిన్ గా ఎంపికైందని తెలుస్తుంది. తాజాగా ఈ చిన్నదాని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి. తాజాగా నిత్యా చీరకట్టులో కొన్ని ఫోటోలు వదిలింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. చీరకట్టులో వయ్యారాలు ఒలకబోస్తూ క్యూట్ పోజులు ఇచ్చింది. ఈ ఫోటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.




# ఈడీ విచారణకు హాజరైన విజయ్‌దేవరకొండ

అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు పలువురు నటులకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో గత నెల 30న ప్రకాశ్ రాజ్ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అయితే నేడు విచారణకు రావాలని విజయ్‌కి నోటీసులు జారీ చేయగా.. తాజాగా అతడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు పలువురు సినీ సెలబ్రిటీలపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే హీరోలు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండతో పాటు రానా దగ్గుబాటి, నటి మంచు లక్ష్మి వంటి వారికి కూడా ఈడీ నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఇప్పటికే విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. సినిమా షూటింగ్‌లు ఉండడంతో విచారణకు మరికొంత సమయం కోరాడు.

# పుష్ప-2 తొక్కిసలాటపై ఎన్‌హెచ్‌ఆర్సీ సీనియస్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ‘పుష్ప 2’ సినిమా ప్రిమీయర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ తొక్కిసలాటలో ఒక మహిళ మరణించగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయంపై అందిన ఫిర్యాదును పరిశీలించిన జాతీయ మానవ హక్కుల కమిషన్, సినిమా థియేటర్ వద్ద తగిన భద్రతా చర్యలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను సీరియస్‌గా పరిగణిస్తూ, మృతురాలి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించాలని అలాగే ఈ సంఘటనపై పూర్తి నివేదికను సమర్పించాలని తెలంగాణ పోలీసులను ఆదేశించింది. కాగా.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది.





# వరుస ప్లాప్స్‌తో కనిపించకుండా పోయిన హీరోయిన్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా రాణించిన అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం ‘గిల్లి’తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆ తరువాత 2011 కెరటంలో సిద్ధార్థ్ రాజ్‌కుమార్ సరసన నటించింది, ఇది తెలుగు మరియు తమిళ భాషలలో విడుదలైంది. ఆ తరువాత తెలుగులో వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ఇదిలా ఉండగా ఇటీవలే తాను ప్రేమించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు నిర్మాత అయిన జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ వలకబోస్తూ అందాల ఆరబోతతో యువతకు చెమటలు పట్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ తెలుగులో సినిమాలు తగ్గించింది ఈ వయ్యారి భామ. తెలుగులో రకుల్ నటించిన లాస్ట్ ఎనిమిది సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అలాగే హిందీలోనూ సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. ఇప్పుడు ఈ బ్యూటీ సినిమాల పరంగా సైలెంట్ అయ్యింది. సినిమాల్లో బిజీగా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను పలకరిస్తుంది రకుల్. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని ఫోటోలను వదిలింది ఈ వయ్యారి భామ.



# చిరంజీవి బర్త్‌డేకు 157 సినిమా ఫస్ట్ లుక్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇటీవలే ‘సంక్రాంతికి వస్తున్నాం’తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది ఈ చిత్రం. అయితే ఈ ప్రాజెక్ట్ నుంచి తాజా అప్‌డేట్ ఒకటి బయటకి వచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా టైటిల్‌తో ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజమైన పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో కథానాయికగా తమిళ లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించబోతుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com

స్పోర్ట్స్

# సిరాజ్ కెరీర్‌లో ఆల్‌టైమ్ బెస్ట్

## ఐసీసీ ర్యాంకింగ్స్ విడుదల




టీమ్ఇండియా స్టార్ పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ టెస్టు ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. రీసెంట్?గా ఇంగ్లాండ్ పర్యటనలో అదిరే ప్రదర్శన చేసిన సిరాజ్?, ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం 674 రేటింగ్ పాయింట్స్?తో 15వ స్థానానికి దూసుకొచ్చాడు. కాగా, సిరాజ్? కెరీర్?లో అతడికి ఇదే అత్యుత్తమ ర్యాంకు కావడం విశేషం. ఇదే ఏడాది జనవరిలో సిరాజ్ ర్యాంకింగ్స్?లో 16వ స్థానం దక్కించుకున్నాడు. మరోవైపు, ఇంకో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. ఇంగ్లాండ్ టూర్?లో 14 వికెట్లు పడగొట్టిన ప్రసిద్ధ్ ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం ప్రసిద్ధ్ 368 రేటింగ్స్?లో 59వ ప్లేస్?లో ఉన్నాడు. ప్రసిద్ధ్?కు కూడా ఇదే కెరీర్? అత్యుతమ ర్యాంక్. కాగా, టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఎప్పటిలాగే తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 889 రేటింగ్స్?తో బుమ్రా టాప్?లోనే కొనసాగుతున్నాడు. కాగా, టాప్ 10లో భారత్ నుంచి బుమ్రా ఒక్కడే ఉన్నాడు.కాగా, సిరాజ్ ఇంగ్లాండ్ పర్యటనలో ఐదో టెస్టులో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఒత్తిడిగా ఉన్న మ్యాచ్?లో మొత్తం 9 వికెట్లు (4 తొలి ఇన్నింగ్స్?, 5 రెండో ఇన్నింగ్స్?) దక్కించుకొని ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఇక ఈ సిరీస్?లో ఓవరాల్?గా 23 వికెట్లు నేలకూల్చాడు. అంతేకాకుండా ఎలాంటి వర్క్? లోడ్ లేకుండా సిరాజ్? ఈ సిరీస్?లో అన్ని మ్యాచ్?లు ఆడాడు. ఇరుజట్లలో పూర్తి స్థాయిలో ఐదు మ్యాచ్?లు ఆడిన ఏకైక బౌలర్ సిరాజే కావడం విశేషం.ఇక బ్యాటింగ్? విభాగంలోకి యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 792 రేటింగ్ పాయింట్లతో జైస్వాల్ టాప్-5లోకి చేరుకున్నాడు. ప్రస్తుతం అతడ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే రిషభ్ పంత్ (768 రేటింగ్స్) 8వ స్థానంలో, కెప్టెన్ శు భ్?మన్ గిల్ (725 రేటింగ్స్) 13వ ప్లేస్?సో కొనసాగుతున్నాడు. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్ పదిలం చేసుకున్నాడు. 908 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.సీనియర్ ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా ఆల్?రౌండర్ల లిస్ట్?లో టాప్?లోనే కొనసాగుతున్నాడు. 405 రేటింగ్స్?తో జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్?లో జడేజా అద్భుతంగా రాణించాడు. బ్యాటింగ్?లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్?లో 7 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ లిస్ట్?లో జడ్డూ తర్వాత మెహదీ హసన్ (305 రేటింగ్స్), బెన్ స్టోక్స్ (295 రేటింగ్స్), వియాన్ మల్డార్ (284 రేటింగ్స్), ప్యాట్ కమిన్స్ (270 రేటింగ్స్) వరుసగా ఉన్నారు.

## మహమ్మద్ సిరాజ్‌కు ఘనస్వాగతం

ఇంగ్లండ్ పర్యటనను ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు ఘనస్వాగతం లభించింది. బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న సిరాజ్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. భారీ ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్న అభిమానులు.. సిరాజ్ భాయ్ సిరాజ్ భాయ్ అని గట్టిగా అరుస్తూ వెల్‌కమ్ చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో సిరాజ్.. 185.3 ఓవర్లు వేసి 23 వికెట్లతో సత్తా చాటాడు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఆఖరి పోరులో మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో టీమిండియాను గెలిపించాడు.374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఆఖరి రోజు ఆటలో ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులే అవసరమవ్వగా.. సిరాజ్ సంచలన ప్రదర్శనతో జెమీ స్మిత్, జెమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్‌లను పెవిలియన్ చేర్చాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనతోనే ఐసీసీ ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ ర్యాంక్ అందుకున్నాడు. మహమ్మద్ సిరాజ్‌కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే యోచనలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఉంది. ఈ విషయాన్ని హెచ్‌సీఏ ప్రతినిధులు మీడియాకు తెలిపారు. 'మేం ఇంకా సిరాజ్‌తో మాట్లాడలేదు. కానీ మేం అతని కోసం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాం. అతను మరికొద్ది రోజులు హైదరాబాద్‌లోనే ఉండే అవకాశం ఉంది. ఇంగ్లండ్ పర్యటనలో దేశం తరఫున మెరుగైన ప్రదర్శన చేయడం మా అందరికీ గర్వకారణం'అని హెచ్‌సీఏ ప్రతనిధులు తెలిపారు.






## టీమిండియాలో ఊహించని మార్పులు

### జట్టు సారథ్య బాధ్యతలపై ఉత్కంట

ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ డ్రా అయిన తర్వాత టీమిండియా నెక్స్ట్ టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం భారత జట్టులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి? ఏయే ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది? సూర్యకుమార్ యాదవ్, బుమ్రా వంటి సీనియర్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉందనే వార్తలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఆసియా కప్ 2025 కోసం టీమిండియా సన్నద్ధమవుతోంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ నెలలో యూఏఈలో జరగనుంది. భారత్ గ్రూప్‌లో పాకిస్థాన్, యూఏఈ, ఒమాన్‌తో కలిసి ఉంది. ఈ టోర్నమెంట్ కోసం భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆసియా కప్‌లో ఆడే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. అతనితో పాటు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు కూడా విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం సన్నద్ధం కావాల్సి ఉండటంతో, సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకోవచ్చు. సూర్యకుమార్ యాదవ్ గైర్హాజరీలో, జట్టు సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో యువ ఆటగాళ్లైన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఆసియా కప్ జట్టులో తమ స్థానాలను పదిలం చేసుకునే అవకాశం ఉంది. స్థిరంగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్ కూడా జట్టులో చోటు దక్కించుకోవచ్చు. కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో యువ బ్యాట్స్‌మెన్లు సంజు శాంసన్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్, రింకూ సింగ్లకు కూడా చోటు లభించవచ్చు. ఆల్ రౌండర్ల విషయంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్లకు బాధ్యతలు అప్పగించవచ్చు. పేస్ బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ వంటి యువ పేసర్లు ఉండవచ్చు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అవకాశం ఉంది. వరుణ్ చక్రవర్తి టీ20ల్లో తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా రాణించాడు.

ఆసియా కప్ కోసం భారత్ జట్టు: బ్యాట్స్‌మెన్లు: యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, శ్రేయాస్ అయ్యర్, తిలక్ వర్మ, రింకూ సింగ్.వికెట్ కీపర్లు: సంజు శాంసన్, ధ్రువ్ జురెల్. ఆల్ రౌండర్లు: హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్.బౌలర్లు: ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ సిరాజ్.

## బెన్ స్టోక్స్‌పై సచిన్ టెండూల్కర్ ఆగ్రహం



ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌పై టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్ -సచిన్ ట్రోఫీలో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్‌లో బెన్ స్టోక్స్ ప్రవర్తించిన తీరును తప్పుబట్టాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీకి చేరువైన టీమిండియా ఆల్‌రౌండర్స్ వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను డ్రాకు అంగీకరించాలని బెన్ స్టోక్స్ ఒత్తిడి చేశాడు. దానికి అంగీకరించకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బెన్ స్టోక్స్ నోరు పారేసుకున్నాడు. హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ బౌలింగ్‌లో సెంచరీ చేస్తారా? అని హేళనగా మాట్లాడాడు. సెంచరీలు అనంతరం భారత్ డ్రాకు అంగీకరించినా.. జడేజాకు షేక్ హ్యాండ్ ఇవ్వకుండా స్టోక్స్ అసహనం వ్యక్తం చేశాడు. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన స్టోక్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ఘటన గురించి మాట్లాడిన సచిన్.. బెన్ స్టోక్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ విషయంలో ముమ్మాటికి అతనిదే తప్పన్నాడు. 'వాషింగ్టన్ సుందర్, జడేజా సెంచరీలు సాధించారు. ఇందులో క్రీడా స్ఫూర్తికి విరద్ధంగా ప్రవర్తించడం ఏం ఉంది? ఈ ఇద్దరూ డ్రా కోసం గొప్ప పోరాటం చేశారు. ఇంగ్లండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అప్పటికీ సిరీస్ ఇంకా డిసైడ్ అవ్వలేదు. అలాంటి సమయంలో భారత ఆటగాళ్లు డ్రాకు ఎందుకు అంగీకరించాలి. ఇంగ్లండ్ ఆటగాళ్లకు వారు ఎందుకు విశ్రాంతి ఇవ్వాలి? హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ చేయాలనేది బెన్ స్టోక్స్ ఇష్టం. అది భారత్ సమస్య కాదు. నా వరకైతే జడేజా, సుందర్ చేసింది సరైనదే. వారు సెంచరీల కోసం కాకుండా డ్రా కోసం ఆడారు. ఆ పోరాటానికి ఫలితంగా శతకాలు దక్కాయి. వారు ఆరంభంలోనే ఔటై ఉంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిచేది కాదు. వారు బ్యాటింగ్‌కు వచ్చిన కొత్తలో హ్యారీ బ్రూక్ బౌలింగ్ చేయలేదు కదా..? ఇందుకు ఇంగ్లండ్ వద్ద సమాధానం ఉందా?ఈ విషయంలో భారత జట్టుకు 100 శాతం మద్దతు ఇస్తాను. అది గంభీర్, శు భ్‌మన్, జడేజా, వాషింగ్టన్ ఎవరైనా సరే.. వారికి నా మద్దతు ఉంటుంది. గత మ్యాచ్‌లో సుందర్ అద్భుతంగా ఆడాడు కదా? వేగంగా ఆడాల్సినప్పుడు ఆ బాధ్యతను పూర్తి చేశాడు.'అని సచిన్ ప్రశంసించాడు.



## భరత్ విజయంపై బుమ్రా ఆనందం

అంతగా అనుభవం లేని యువ జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా అద్భుతమైన ఫలితాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఐదు టెస్టుల సిరీస్ ను 2-2తో సమం చేసింది. తాజాగా ఈ విజయంపై భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆనందం వ్యక్తం చేశాడు. సుదీర్ఘమైన ఈ టెస్టు సిరీస్ ఎన్నో మధురానుభుతులను నింపిందని పేర్కొన్నాడు. చాలా కఠినమైన, పోటీతత్వంతో కూడిన ఈ సిరీస్ ద్వారా ఎంతో నేర్చుకున్నమాని సోషల్ మీడియా వేదిక ఇన్ స్టాగ్రామ్ లో పోస్టు చేశాడు. అనంతరం నెక్స్ట్ ఏంటి..? అని సరదాగా అభిమానులను ప్రశ్నించాడు. చాలా మంది యువకులతో కూడిన టీమిండియాలో బుమ్రాతోపాటు కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాకు మాత్రమే అంతర్జాతీయ టెస్టుల్లో సుదీర్ఘ అనుభవం ఉండగా, మహ్మద్ సిరాజ్ కు కాస్త ఎక్స్ పిరీయిన్స్ ఉంది. అయినప్పటికీ, కఠినమైన ఇంగ్లాండ్ గడ్డపై ఆ జట్టును సవాలు చేసి, దాదాపు ప్రతి టెస్టులో ఇండియానే డామినేట్ చేసింది. ఆఖరుకు సిరీస్ ను కూడా ఎవరూ ఊహించని విధంగా 2-2తో సమం చేసింది. ఈ సిరీస్ లో ముందే చెప్పినట్లుగా బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడాడు. అయినప్పటికీ నాలుగో లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఓవరాల్ గా 14 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అందులో రెండు ఫైఫర్ లు ఉండటం విశేషం. తను ఆడని రెండు టెస్టుల్లోనే టీమిండియా గెలుపొందడం విశేషం. మరోవైపు ఈ టూర్ గురించి భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ కూడా ఎమోషనల్ గా పోస్టు పెట్టాడు. ఈ టూర్ లో తాను చాలా పొందానని, మరిచి పోలేదని సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. కఠినమైన పరిస్థితులకు నిలబడి, జట్టు ప్రదర్శించిన పోరాట పటిమను చూసి తను గర్వ పడుతున్నానని పేర్కొన్నాడు. దేశానికి ప్రాతినిథ్యం వహించడం ఎంతో గర్వపడే విషయమని పంత్ చెప్పుకొచ్చాడు. జట్టు కోసం ఆటగాళ్లంతా ప్రాణం పెట్టి ఆడుతారని గుర్తు చేశాడు. ఈ టూర్ లో తమకు అండగా నిలిచిన సపోర్టు స్టాఫ్ కు , అభిమానులకు థాంక్స్ చెప్పాడు. తమ జట్టు చాలా ఆకలితో ఉందని, ఐకమత్యంతో మరింత క్రికెట్ ను ముందుకు తీసుకుపోవడానికి సిద్దంగా ఉన్నామని పేర్కొంటూ, సిరీస్ కు సంబంధించి కొన్ని ఫొటోలను షేర్ చేశాడు. ఇక నాలుగో టెస్టు వరకు ఆడిన పంత్.. ఆ టెస్టులో పాదం గాయంతో దూరమయ్యాడు. అయినప్పటికీ ఆ టెస్టులో కీలక దశలో బ్యాటింగ్ చేసి, స్ఫూర్తి నింపాడు.

## ఇప్పటికైనా సిరాజ్ ప్రతిభను గుర్తించాలి

**ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే ఆడించాలి**

**భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్**

ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయం సాధించడం వెనకాల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో తొమ్మిది వికెట్లతో చెలరేగిన సిరాజ్.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సైతం సొంతం చేసుకున్నాడు. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేసినప్పటికీ, వారిని కాదని, కీలకదశలో వికెట్లు తీసి, ఒత్తిడిని తట్టుకుని నిలబడిన అతడికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సిరాజ్ బౌలింగ్ ను చూసి ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ లోని అన్ని మ్యాచ్ లు ఆడటంతోపాటు 185కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశాడని గుర్తు చేశారు. అలాగే 23 వికెట్లు సాధించి, సిరీస్ లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. అలాంటి సిరాజ్ పై భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇన్నాళ్లుగా సిరాజ్ కు రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఇప్పటికైనా అతడి ప్రతిభను గుర్తించాలని అశ్విన్ అభిప్రాయ పడ్డాడు. ఈ సిరీస్ లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని, కీలక దశలో వికెట్లు తీసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నాడు. అతను టెస్టుల్లో నెంబర్ వన్ బౌలర్ గా మారాడని ప్రశంసించాడు. అతని కమిట్మెంట్ అద్భుతమని, ఐదు టెస్టుల్లోనూ బౌలింగ్ చేసి, అత్యధిక వికెట్లు తీశాడని ప్రశంసించాడు. అయితే వయసు పై బడుతున్న కొద్దీ, అతడిని మెరుగ్గా యూజ్ చేసుకోవాలని, ముఖ్యమైన మ్యాచ్ ల విషయంలో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ తనకు కూడా వర్తింప జేయాలని సూచించాడు. ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే అతడిని ఆడించాలని పేర్కొన్నాడు. భారత పేస్ విభాగాన్నిమరింత బలోపేతం చేయాలని, స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా లేని సమయంలో సిరాజ్ ఒక్కడిపైనే టీమ్ ఆధారపడకుండా ప్రత్యామ్నాయాలు సిద్దం చేయాలని అశ్విన్ సూచించాడు.